# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 27, అక్టోబర్ 2024 | 16 పేజీలు


## నేడు రామగిరిలో పర్యటించనున్న మంత్రి దుద్దిళ్ళ



రామగిరి-ప్రభాతవార్త సింగరేణి సంస్థ రామగుండం-3 ఏరియా ఆధ్వర్యంలో నేడు ఆదివారం స్థానిక జిఎం కార్యాలయ సమీపంలో ఎకో పార్క్ శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ముఖ్యఅతిథిగా పాల్గొంటారని సమాచారం.

2లో...

## గ్రామాల్లో విచ్చల విడిగా

# గుడుంబా అమ్మకాలు

**మంథని రూరల్ - ప్రభాతవార్త:** మంథని మండలంలోని వివిధ గ్రామాల్లో గుప్పుమంటున్న గుడుంబా అమ్మకాలు మత్తులో తేలుతున్న యువత. అదేవిధంగా గుడుంబా తాగి రోడ్డుపైన పడుతున్న కుటుంబాలు ఎన్నో ఉన్నాయి. అయినను తాగేవారిలో అమ్మేవారిలో ఏలాంటి మార్పు రాకపోవటంతో వారి కుటుంబాలు చిద్రం మవుతున్నాయి. అధికారులు బెల్టుషాపుల నిర్వాహకులకు కౌన్సిలింగ్ ఇచ్చినా మార్పు రాలేదు. బెల్టుషాపులు నిర్వహించే వారిపైన చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఈ దందా చేసేవారి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుంది. అంతేగాని మద్యం ప్రియుల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకుని సంబంధిత అధికారులు ఏలాంటి అనుమతులు లేకుండా బెల్టుషాపులు గాని గుడుంబా అమ్మకాలను ఆరికట్టవలసిన భాద్యత ఎంతైనా ఉంది.

- కిరాణం ముసుగులో బెల్టుషాపుల దందా
- రోడ్డున పడుతున్న కుటుంబాలు
- చోద్యం చూస్తున్న అధికారులు



2 లో..



2 లో..

## తపాలా శాఖ ఉద్యోగి

# ఘరానా మోసం

- పోస్టాఫీస్ ముందు బాధితుల ఆందోళన - ఉన్నత అధికారుల విచారణ

రామగిరి-ప్రభాతవార్త: గ్రామాల్లోని ప్రజలు చాలావరకు పేద,మద్యతరగతి కుటుంబాలకు చెందినవార్రై కూలి నాలి చేసుకోని జీవనం కొనసాగిస్తుంటారు.రెక్కాడితేగాని డొక్కాడని బతుకులు కావడంతో కష్టపడి సంపాదించిన దాంట్లో కొంత రోజు వారి అవసరాలకు పోను,మిగిలింది పొదుపు చేసుకోవాలనే ఉద్దేశ్యంతో సంపాదించిన దాంట్లో కొంచెం తమ పిల్లల భవిష్యత్ కోసం, కొంత మేర వృద్దాప్యం లో ఆసరాగా ఉంటుందని వివిధ పథకాల్లో పెట్టుబడులు పెడుతూ పొదుపు చేస్తుంటారు. కొంతమంది అవకాశవాదులు వారి అవకాశాన్ని ఆసరాగా చేసుకోని వాటిని కాజేసి ఖాతాదారులను రోడ్డున పడేస్తున్నారు.ఇలాంటి ఘటనే రామగిరి మండలం బేగంపేట పోస్టాఫీస్‌లో జరుగగా అది కాస్త ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

## మెడికల్ ఆఫీసర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్

2 లో..

ఇందుర్తిలో మహిళా స్వశక్తి యూనిట్లను అభినందించారు



చిగురుమామిడి, ప్రభాతవార్త : చిగురుమామిడి మండలంలో శనివారం రోజున కలెక్టర్ పమేలా సత్పతి పలు గ్రామాల్లో ఆకస్మిక తనిఖీలు చేశారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించే సమయానికి సీటులో మెడికల్ ఆఫీసర్ లేకపోవడం, ఓపీ రిజిష్టర్ చూసి షాకైన కలెక్టర్ 66 మందిని పరీక్షలు జరిపినట్లు, పేషెంట్ల సమాచారం, గ్రామం, ఫోన్ నెంబర్ వంటి వివరాలు రిజిష్టర్‌లో ఎంటర్ చేయకపోగా, నిన్న, మొన్నటి ఓపీలు 12, 16, 20 ఉండటం, శనివారం నాడు మాత్రం 66 మంది ఓపీలు అని రిజిష్టర్‌లో రాయడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పరిశ్రమల అనుమతులు సకాలంలో పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త: పరిశ్రమల ఏర్పాటుకు అనుమతుల విషయంలో జాప్యం లేకుండా సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అధికారులను అదేశించారు. సమీకృత కార్యాలయంలో శనివారం పరిశ్రమల శాఖ, వివిధ విభాగల అధికారులతో డిఏపిసి-టిఎస్ఐపాస్ టీ ఫ్రైడ్ పై కలెక్టర్ సందీప్ కుమార్ ఝు సమీక్ష సమావేశం నిర్వహించారు.



2లో...

# గ్రామాల్లో విచ్చల విడిగా గుడుంబా అమ్మకాలు

మొదటి పేజి తరువాయి...

అంతేగాని మద్యం ప్రియుల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకుని సంబంధిత అధికారులు ఏలాంటి అనుమతులు లేకుండా బెల్టుషాపులు గాని గుడుంబా అమ్మకాలను ఆరికట్టవలసిన భాద్యత ఎంతైనా ఉంది. గ్రామాల్లో పుట్ట గొడుగుల్లా గల్లీగల్లీకోక బెల్టు షాపుల్లో 90ఎంఎల్‌మద్యానికి రూ100 నుండి రూ.130 వరకు తీసుకుంటున్నారు. గ్రామాల్లో ఎక్కువ మంది కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. అధిక ధరలకు బెల్టుషాపుల్లో మద్యం అమ్మటం ద్వార వారు పొద్దంతా కష్టపడి చేసిన కష్టాన్ని మొత్తం బెల్టుషాపుల్లో ఖర్చుచేస్తున్నారు. గ్రామాల్లో బెట్టుషాపులు రాత్రి పగలు తేడా లేకుండా ఎప్పుడు తలుపు తట్టితే అప్పుడే మద్యం ఇస్తున్నారు. దీనితో రోజంతా కష్టపడి సంపాదించిన డబ్బులు మద్యానికి వెచ్చించటంతో వారి కుటుంబాలు రోడ్డుపైన పడుతున్నాయి. మండలంలోని గద్దలపల్లి, రచ్చపల్లి, అక్కెపల్లి తదితర గ్రామాల్లో విచ్చల విడిగా గుడుంబా అమ్మకాలు సాగుతున్నాయి. కూలీ చేసి వారు బెల్టుషాపుల్లో అధిక ధరలకు మద్యం కొనలేని వారు చౌకగా వస్తున్న గుడంబా ప్యాకెట్లను కొనుగోలు చేసి సేవిసు_్తన్నారు. వారు మద్యం మత్తులో ఉంటూ కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో యువత నిరంతరం గుడుంబా మత్తులో ఉంటున్నారు. యువత వద్ద డబ్బుల ఎక్కువగా లేకపోవటంతో గ్రామాల్లో తక్కువ ధరలకు అందుబాటులో ఉండే గుడుంబాను సేవిస్తున్నారు. దీనితో వారు మత్తుకు బానిసలవుతున్నారు. గుడుంబాను ప్యాకెట్లలో నింపి వివిధ గ్రామాలకు సరఫరా చేసి ఒక్కొక్క ప్యాకెట్‌కు రూ. 15 నుండి రూ. 25 వరకు విక్రయిస్తున్నారు. దీనితో గ్రామాల్లో తక్కువ ధరకు అందుబాటులో ఉండే గుడుంబాకు బానిసలై ఆరోగ్యాలను పాడుచేసుకుంటున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి నాటుసారా గుడుంబా, బెల్టుషాపులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఇకనైనా అధికారులు చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి.



## బెల్టు దుకాణాలు గుడుంబా విక్రయాలపై కఠిన చర్యలు

### ఎక్సైజ్ సిఐ రాకేష్



మంథని ఎక్సైజ్‌సర్కిల్ పరిధిలో ఎవరైన బెల్టు దుకాణాలు నడిపించినా గుడుంబా విక్రయాలు సాగించినా వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని మంథని ఎక్సైజ్ సిఐ ఎ. రాకేశ్ తెలిపారు. జనవరి నుండి నేటివరకు 269 కేసులు నమోదు చేయటం జరిగిందని అదేవిధంగా 124మందిని వివిధ కేసుల్లో అరెస్టు చేయటం జరిగిందని 626లీటర్ల గుడుంబాను 50,670 లీటర్ల బెల్లం పానకాన్ని 14 వాహనాలను సీజ్ చేయటం జరిగిందన్నారు. నాటుసారా, బెల్టుసాపులపైన ప్రత్యేక దృష్టి పెడుతామని తెలిపారు.

# మెడికల్ ఆఫీసర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్

మొదటి పేజి తరువాయి...

ఆఫరేషన్ థియేటర్, రోగులు చికిత్స తీసుకునే గధులు, ఇతర గధులు అస్తవ్యస్తంగా ఉన్నాయని, గధుల్లో దుర్వాసనలు వస్తున్నాయని కోపం చేశారు. వెంటనే జిల్లా వైద్యాధికారి ఫోన్ చేసి మెడికల్ ఆఫీసర్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కావల్సిన మందులు, వ్యాక్సినలకు సంబంధించిన ఇండెంట్స్, రిక్వేస్ట్ పెట్టడం లేదని, ఇన్‌పేషెంట్స్ రిజిష్టర్ కూడా అందుబాటులో లేకపోవడంపై కలెక్టర్ సీరియస్ అయ్యారు. అనంతరం ఇందుర్తిలోని ఇందిరా మహిళా శక్తి యూనిట్లను కలెక్టర్ పరిశీలించారు. బ్యాంకు లింకేజీ రుణం ద్వారా బ్యూటీ పార్లర్, మాచింగ్ సెంటర్, పిండి గిర్నీలను ఏర్పాటుచేసుకున్న యూనిట్లతో మాట్లాడారు. వారియొక్క ఆదాయం గురించి అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ శ్రీధర్, ఎంపిడీఓ ఖాజామోయినుద్దీన్, డీపీఎం ప్రవీణ్‌కుమార్, ఎంపీఓ రాజశేఖర్‌రెడ్డి, మెడికల్ ఆఫీసర్ రాజేష్, ఏపీఎం సంపత్, సీసీలు, వీవోలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తపాలా శాఖ ఉద్యోగి ఘరానా మోసం

మొదటి పేజి తరువాయి...

కొంతమంది అవకాశవాదులు వారి అవకాశాన్ని ఆసరాగా చేసుకోని వాటిని కాజేసి ఖాతాదారులను రోడ్డున పడేస్తున్నారు.ఇలాంటి ఘటనే రామగిరి మండలం బేగంపేట పోస్టాఫీస్ లో జరుగగా అది కాస్త ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.కాయా కష్టం చేసుకోని పోస్టాఫీస్‌లో డిపాజిట్ల రూపంలో దాచుకున్న 30 మందికి పైగా డిపాజిటర్ల నుండి 30 లక్షలకు పైగా నగదును కాజేసి ఖాతాదారులకు నకిలీ పాస్ పుస్తకాలు అందజేసిన ఘటన బేగంపేట పోస్ట్ ఆఫీస్‌లో చోటుచేసుకుంది.బాధితుల ఫిర్యాదుతో స్పందించిన పోస్టల్ అధికారులు శనివారం విచారణమొదలుపెట్టారు.ప్రజల నుంచి లక్షలాది రూపాయలు డిపాజిట్లు చేయించుకున్న మహిళా పోస్టుమాస్టర్ డిపాజిటర్లకు నకిలీ పాస్ పుస్తకాలు,రశీదులు ఇచ్చి సదరు డబ్బులు స్వాహా చేసినట్లు ఆరోపణలు వెళ్ళువెత్తుతున్నాయి.ఈ విషయం వెలుగులోకి రావడంతో బాధితులంతా పోస్టల్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు అధికారులు బేగంపేట పోస్టాఫీస్‌కు చేరుకోని విచారణ చేపట్టారు.అనంతరం సెంటినరీకాలనీ లోని పోస్టాఫీస్ వద్ద బాధితులతో మాట్లాడి పూర్తి వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు.ఈ విచారణ ఇంకా



మూడు రోజుల వరకు కొనసాగవచ్చని పోస్టల్ అధికారులు తెలిపారు.పూర్తి విచారణ అనంతరం వివరాలు వెల్లడిస్తామని పోస్టల్ ఇన్స్పెక్టర్ తెలిపారు.





# నేడు రామగిరిలో పర్యటించనున్న మంత్రి దుద్దిళ్ళ

మొదటి పేజి తరువాయి...



అనంతరం ఓసిపి-1 ఉపరితల గని కార్యలయ ఆవరణలో జరిగే గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో హాజరవుతారనే సమాచారం ఉంది.

## పరిశ్రమల అనుమతులు సకాలంలో పూర్తి చేయాలి

మొదటి పేజి తరువాయి...



సమీకృత కార్యాలయంలో శనివారం పరిశ్రమల శాఖ, వివిధ విభాగల అధికారులతో డిపిపిసి-టిఎస్ఐపాస్ టీ ప్రైడ్ పై కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీక్ష సమావేశం నిర్వహించారు. పరిశ్రమల ఏర్పాటుకు ఇప్పటిదాక ఎన్ని దరఖాస్తులు వచ్చాయి ,అనుమతులు ఎన్ని ఇచ్చారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఎన్ని ఉన్నాయని అన్నారు. ఏఏ కారణాలతో నిలిచిపోయాయో వివిరాలు తెలియాజేయాలని అన్నారు. డిపిపిసి-టిఎస్ఐపాస్ కిందం పిసిబి 2,సెస్,ప్యాక్టరిస్ ,నీటిపారుదల శాఖ వద్ద ఒక్కో అప్లికేషన్ పెండింగ్‌లో ఉన్నాయని ఇండ్రస్టిస్ జిఎం గణేష్ రాం తెలిపారు. టీ ప్రైడ్ కింద ఎస్సిలకు 21 ఎస్టిలకు 19 దివ్యాంగులకు ఒకటి పావలా వడ్డి కింద 2 యూనిట్స్ మంజూరయ్యాయని తెలిపారు. ఈ సమావేశంలో ఇండ్రస్టీస్ ఏడి భారతి, డిస్ట్రిక్ ఫైర్ ఆపీసర్ శ్రీనివాస్ రెడ్డి, ఎల్డీఎం మల్లికార్జున్,జిల్లా ఇరిగేషన్ అధికారి అమరెందర్ రెడ్డి, సెస్ ఎండి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సి కార్పోరేషన్ ఈడి స్వప్న, డిటిసిపిఓ అన్సార్, లెబర్ ఆపీసర్ నజీర్ అహ్మద్, డిటిడిఓ జనార్ధన్ రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పిచ్చి కుక్కల స్వైర విహారం

### - గాయడుతున్న ప్రజలు



**కొనరావుపేట, ప్రభాతవార్త:** కొనరావుపేట మండలంలోని పలు గ్రామాల్లో పిచ్చి కుక్కలు తిరుగుతూ పలువురిని కరుస్తున్నట్లు మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొనరావుపేట మండలం పట్టిమల్ల గ్రామంలో ఆర్య అనే బాలున్ని పిచ్చి కుక్క దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. తీవ్రంగా గాయపడ్డ ఆర్యను వైద్యం కోసం సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. గ్రామాల్లో గత కొన్ని రోజులుగా కుక్కల బెడద ఎక్కువైందని, కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని అధికారులకు విన్నవిస్తున్న పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి కుక్కల బెడద నుంచి కాపాడాలని మండలప్రజలు కోరుతున్నారు.

## పత్తి పంటల పరిశీలన

**మేడిపల్లి,ప్రభాతవార్త** మండలంలోని కల్వకోట గ్రామంలో మండల వ్యవసాయ అధికారి ఎండి.షాహిద్ అలీ పత్తి పంటలను పరిశీలించారు. ప్రస్తుత పరిస్థితుల్లో పత్తిలో రసం పీల్చే పురుగులు ఆశించే అవకాశాలు ఉన్నందున ముఖ్యంగా తామరపురుగు, తెల్లదోమ, పీను బంక పత్తి పంటను ఎక్కువ ఆశించే అవకాశాన్ని తోటలలో గమనించడం జరిగిందన్నారు. రైతులు రసం పీల్చే పురుగు ఉదృతి ఎక్కువగా ఉంటే అసెటమీప్రిడ్ 50గ్రాములు, పరేఖ, మిథ్యాక్జిమ్ అనే మందు ఎకరానికి 40గ్రాములు, ఇమీడా క్లోత్రేడ్ మందు 60మిల్లీమీటర్లు చొప్పున పిచికారీ చేసుకొని తమ పత్తి పంటను రకం పీల్చే పురుగుల బారీ నుండి రక్షించుకోవచ్చున్నారు. ఈ పరిశీలనలో రైతులతో పాటూ మాజీ సర్పంచ్ పాల్గొన్నారు.



## నిత్యావసర వస్తువుల పంపిణీ

కోరుట్ల, ప్రభాతవార్త



మండలంలోని తిమ్మాయిపల్లె గ్రామానికి చెందిన వడ్డెర కాలనీలో నివసిస్తున్న దండుగుల సీతారాం (58) అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. నిరుపేద కుటుంబం కావడంతో దహన సంస్కారాలు కూడా చేయలేని పరిస్థితి ఉండడంతో మన ఉదయం ఫౌండేషన్ సభ్యులను మృతుని భార్య ఎర్రవ్వ సహాయం చేయాలని ప్రార్థించింది. మన ఉదయం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం 25కిలోల బియ్యంతో పాటూ 15రకాల నిత్యావసర వస్తువులను, వెయ్యి రూపాయాలను ఆర్థికంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పంచతి బాలరాజు, దొంతి మధు, పల్లపు సంతోష్, పంచతి అరవింద్, ఉడుత మనోజ్, గజార్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్ర సాంకేతిక రంగానికి గణితం ఒక గొప్పవరం

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 26 ప్రభాతవార్త :**

శాస్త్ర సాంకేతిక రంగానికి గణితం ఒక గొప్పవరం కేయూ గణిత విభాగంలో శనివారం విభాగ అధిపతి డా.భారవిశర్మ ఆధ్వర్యంలో ఒకరోజు సెమినార్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో గణితానికి సంబంధించిన లినియర్ ఆల్జీబ్రా, పాక్షిక అవకలన సమీకరణలు, అను అంశాలపై ప్రత్యేక చర్చ జరిగింది. రిజిస్ట్రార్ ఆచార్య మల్లారెడ్డి హాజరై గణితం, సైన్స్ కు సాంకేతిక రంగానికి దోహదపడుతుందని అన్నారు. ఎన్ఐటీ వరంగల్ రిటైర్డు ఆచార్యులు ప్రొ వైఎన్.రెడ్డి, ప్రొ.ఎస్ఎస్వి ఎన్శర్మ ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, శాస్త్ర సాంకేతికరంగానికి లీనియర్ ఆల్జీబ్రా, పాక్షిక అవకలన సమీకరణాలు ఎలా ఉపయోగపడుతాయో వివరంగా ఉపన్యసించారు. యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సురేష్లాల్, డీన్ ఆఫ్ సైన్స్ ఆచారయ హనుమంతు పాల్గొని సమాజానికి గణితం యొక్క ఆవశ్యకత తెలియచేశారు. కార్యక్రమంలో డా.ఎల్వీ రాజ్కుమార్, డా.తిరుమలదేవి, డా.సోమయ్య, డా.సౌజన్య, నాగయ్య, రవికుమార్, శ్రీలక్ష్మి, మంజుల, వివిధ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ఏటూర్నాగారం, అక్టోబర్ 26, ప్రభాతవార్త:**

ఏటూర్నాగారం మండల కేంద్రంలోని ఆకులవారి ఘన్పూర్కు చెందిన పకల రవీందర్ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతతో మృతి చెందాడు. రవీందర్ నిరుపేద కుటుంబానికి చెందిన వాడు కావడంతో ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని గండేపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, రూ. 2000 నగదును శనివారం ఆ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు గండేపల్లి నర్సయ్య, కమిటీ సభ్యులు సత్యం, శ్రీనివాస్, గంప కిరణ్, లక్కీ సాగర్,సమ్మయ్య, కుమ్మరి చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## మనువాద ఫ్యూడల్ విధానానికి ప్రత్యామ్నాయమే అంబేద్కరిజం

**ములుగు, అక్టోబర్ 26, ప్రభాతవార్త :**

మనువాద ఫ్యూడల్ పెట్టుబడి దారి విధానానికి ప్రత్యామ్నయం మార్క్సిజం, అంబేద్కరిజం పరిష్కారం అని ఎంసిపిఐయు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమార స్వామి అన్నారు. ములుగు పట్టణంలో కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ మాజీ ఎమ్మెల్యే 16వ వర్ధంతి సందర్భంగా జంగిలి సుధాకర్ అధ్యక్షతన శనివారం సభ జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా ఎంసిఐయు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమార స్వామి హాజరైనారు. ఈ సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయాలు మార్క్సిజం అంబేద్కర్ ఆలోచన విధానం అనే అంశంపై మాట్లాడారు. భారతదేశంలో మనువాదం కార్పోరేట్ పెట్టుబడిదారులతో దేశ ప్రజలకు రాజ్యాంగానికి ముప్పు ఉన్నదని అన్నారు. 77 సంవత్సరాల స్వాతంత్ర్యంలో స్వతంత్ర భారతదేశంలో ఆకలి, దరిద్రం, నిరుద్యోగం, ఆత్మహత్యలు, అత్యాచారాలు, హింసతో పాటు కుల మత భేదాలు, ప్రాంతీయ తత్వాలను పాలక వర్గాలు అనైతిక రాజకీయ విధానాలతో పెంచి పోషిస్తున్నారని తెలిపారు. సెక్యులర్ పేరుతో కాంగ్రెస్ పార్టీ దేశాన్ని సుధీర్ఘ కాలంగా పాలించి ఆర్థిక దోపిడితో పాటు కులమత తత్వాలను పెంచి పోషిస్తుందని పేర్కొన్నారు.

## సహకార సంఘం నిధుల దుర్వినియోగం అవాస్తవం

**పెగడపల్లి అక్టోబర్ 26, ప్రభాతవార్త :**



పెగడపల్లి వ్యవసాయ సహకార సంఘంలో రూ.1.8 కోట్ల నిధులు దుర్వినియోగ ం జరిగినట్లు గత కొన్ని రోజుల నుండి వస్తున్న ఆరోపణలు నిజ ం కాదని సహకార సంఘం అధ్యక్షులు వోరుగంటి రమణారావు అన్నారు. సహకార సంఘం సర్వ సభ్య సమావేశం సంఘ అవరణలో శనివారం డైరెక్టర్లు, రైతులు అధ్వర్యంలో శనివారం జరిగింది. అభివృద్ధి పనులు చూడకుండానే, సహకార సంఘం రికార్డులు పూర్తి పరిశీలించకుండా అధికారులు తప్పుడు నివేదికలు ప్రభుత్వానికి పంపారన్నారు. నష్టాల్లో ఊబిలో కూరుకపోయిన సంఘాన్ని గత పది సంవత్సరాల నుండి అభివృద్ధి పథంలో నిలిపామని, రాజకీయ కారణాలతో సంఘం ప్రతిష్టను దెబ్బతీయడం సరికాదన్నారు. పూర్తి స్థాయి విచారణ జరిపించాలని రమణరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవో గోపాల్రెడ్డి, డైరెక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**పెగడపల్లి అక్టోబర్ 26, ప్రభాతవార్త :**



మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 93 మంది లబ్ధిదారులకు రూ.24 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. మండలంలోని రాములపల్లి, నంచర్ల, దేవికొండ గ్రామాలలో చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, నాయకులు చాట్ల విజయభాస్కర్, తడగొండ రాజు, గోగూరి సతీష్ రెడ్డి. కడారి తిరుపతి, పూసాల తిరుపతి, సింగసాని స్వామి, ఆకుల విష్ణు, ఇస్లావత్ రవినాయక్, బొడ్డు రమేష్, పవన్ రెడ్డి, కట్ల సత్తయ్య, కట్ల తిరుపతి, నీటి రాజుకుమార్, దీకొండ మహేందర్, కొత్త శ్రీనివాస్, అంజయ్య, రవి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## టీచర్స్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు పత్రాల అందజేత

**ఏటూర్నాగారం, అక్టోబర్ 26, ప్రభాతవార్త:**

వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయుల నియోజకవర్గ పరిధిలోని ఉన్నత పాఠశాలలు మరియు ఆపై విద్యా సంస్థల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులందరూ విధిగా ఓటు హక్కుకు నమోదు చేసుకోవాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పోడెం సమ్మయ్య అన్నారు. ఏటూర్నాగారం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గిరిజన గురుకుల పాఠశాల మరియు కళాశాల మరియు జిల్లా ఉన్నత పాఠశాల ఏటూర్నాగారం, రామన్నగూడెం పాఠశాలలో ఎమ్మెల్సీ నమోదు ఫారాలను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ నవంబర్ 1వ 2018 తేదీ నుండి అక్టోబర్ 31, 2024 వరకు ఈ 6 సంవత్సరాల కాలంలో ఏదైనా మూడు సంవత్సరాలు ఉన్నత పాఠశాలలో మరియు ఆ పై స్థానాల్లో పని చేసిన ఉపాధ్యాయులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ మండల అధ్యక్షుడు పత్రి కిరణ్, ఉపాధ్యాయులు పోడెం ప్రసాద్, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## బీర్పూర్ మండలంలో మెగా డెంటల్ క్యాంప్

**బీర్పూర్,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలో తుంగూర్ గ్రామంలో భారత్ డెంటల్ మరి ఇంప్లాంట్ సెంటర్ వారు ఉచిత మెగా డెంటల్ క్యాంప్ను ఆదివారం రోజున ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు నిర్వహించబడునని డాక్టర్ ఎంఏ నయిమ్ తెలిపారు.మండలంలో గ్రామాలలో దంత సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ తుంగూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల వద్దకు విచ్చేసి ఉచితంగా దంత వైద్య పరీక్షలు చేయించుకోగలరని విజ్ఞప్తి చేశారు.దంతాలకు సంబంధించిన ఎటువంటి సమస్యలు ఉన్న పరీక్షించి తగిన సలహాలు సూచనలు ఇవ్వబడునని తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని డాక్టర్ నయిమ్ మనవి చేశారు.

## ఘనంగా ఐఎన్టియుసి యూనియన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం 327-ఐఎన్టియుసి యూనియన్ ఆవిర్భవించి 70 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా జగిత్యాల జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షులు ఎన్.రాంజీనాయక్ కార్యాలయంలో శనివారం జెండా ఆవిష్కరించి,ఆవిర్భావ దినోత్సవం వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్.రాంజీ నాయక్ మాట్లాడుతూ గత 70 సంవత్సరాల నుండి కార్మికుల శ్రేయస్సుకై 327 యూనియన్ కృషిని మరువలేనిది అని ఇక ముందు కూడా కార్మికుల హక్కుల కోసం పోరాడుతూ,కార్మికుల చట్టాలను కాపాడుతామని,అలాగే ఆర్టిషన్లకు ఎపిసెబ్ రూల్స్,వర్తింపజేయాలని అన్మాన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సభ్యులు, ఎన్.బాలు నాయక్,రవీంధర్రావు,సంధ్య,చంద్రకళ,ప్రమోద్,ప్రకాష్,శంకర్ రాజమల్లు, రాజలింగం,శ్రీనివాస్రెడ్డి,కుమారస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## గంగారెడ్డి కుటుంబీకులను పరామర్శించిన మధుయాష్కీ

**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :**



జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామంలో ఇటీవల హత్యకు గురైన కాంగ్రెస్ నాయకుడు గంగారెడ్డి కుటుంబ సభ్యులను శనివారం మాజీ ఎంపి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మధుయాష్కీ పరామర్శించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.వెంట జగిత్యాల ఎమ్మెల్సీ జీవన్రెడ్డి ఉన్నారు.హత్యకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు.ఆయనతోపాటు ప్రభుత్వ విప్ లక్ష్మణ్కుమార్,గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## డా.సావుల సురేష్సంస్మరణ సభ

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 26 ప్రభాతవార్త :**

కేయూ కామర్స్ విభాగం కాంట్రాక్టు అధ్యాపకుడు డా.సావుల సురేష్ సంస్మరణ సభను యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ డా.సురేష్కుటుంబాన్ని ఆదుకుంటామని ఆర్థికసాయం అందిస్తామని తెలిపారు. రాష్ట్రంలోని 12యూనివర్శిటీల కాంట్రాక్టు అధ్యాపకుల సహకారంతో ఒకలక్ష 25వేల రూపాయల చెక్కును యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకుల రాష్ట్ర బాధ్యులతో కలిసి సురేష్ కుటుంబానికి అందించారు.

# సేవాభారతి సేవలు అమోఘం

### జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :





ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థ సేవాభారతి ద్వారా పేద, గ్రామీణ విద్యార్థులకు, మహిళల అభ్యున్నతి కోసం వాల్మీకి ఆవాసం-సేవా భారతి జగిత్యాల శాఖ అందిస్తున్న సేవలు అమోఘమని ఎమ్మెల్యే డా.సంజయ్ హర్షం వ్యక్తం చేశారు. వాల్మీకి ఆవాసం సేవా భారతి ధరూర్ క్యాంప్ జగిత్యాలలో వారి ఆధ్వర్యంలో మూడవ బ్యాచ్‌కు ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమం ముగిసిన సందర్భంగా సంబంధిత సర్టిఫికేట్స్ పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక పరిస్థితులలో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో మహిళలు ఆర్థికంగా స్వయంశక్తితో ఎదగడానికి ముందుకు రావాలన్నారు. స్వశక్తిసంఘాల ద్వారా మహిళలు తమకు తాము ఎదుగుతూ కుటుంబానికి ఆదర్శంగా నిలవాలన్నారు. ఆర్థికంగా ఎదగడానికి, ఆత్మస్థైర్యం పెంపొందించడానికి మహిళలకు, యువతలకు వివిధ రకాల వృత్తి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్న సేవాభారతి కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న సేవాభారతి ప్రాంత సంఘటనా కార్యదర్శి శ్రీవాసు మాట్లాడుతూ సేవాభారతి ద్వారా దేశ వ్యాప్తంగా మహిళలు, యువత, విద్యార్థులకు అండగా ఉంటూ, వారి వారి జీవితాలను సవ్యమైన దిశలో నడిపించుకోవడానికి అనేక రకాల శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. యువత పెడదారి పట్టకుండా చిన్న నాటినుంచే తల్లిదండ్రులు పిల్లలకు సంస్కారం నేర్పించినప్పుడే సమాజం వారి వారి కుటుంబాలు బాగుంటాయన్నారు. సేవాభారతి అందించే సంస్కారాన్ని అలవర్చుకోవాలని ఈ సందర్భంగా శ్రీవాసు కోరారు. మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా తలపెట్టిన మహిళ స్వశక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ సర్టిఫికేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆవాసం అధ్యక్షుడు జిడిగే పురుషోత్తం, రోటరీ క్లబ్ పూర్వ అసిస్టెంట్ గవర్నర్ సిరిసిల్ల శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్ వొద్ది శ్రీలతరామ్మోహన్‌రావు, నిర్వాహక ప్రతినిధులు, సందెల్లి మదన్‌మోహన్‌రావు, అశోక్‌రావు, బెజ్జంకి సంపూర్ణచారి, మహిపాల్‌రెడ్డి, స్రవంతి, కోటగిరి సంధ్యారాణి, స్వప్న, అమల, శిక్షణ కేంద్రం నిర్వాహకులు నక్క కవిత, కవోష్ట, సత్యం, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుంట్ల కుటుంబంది రాజకీయ వ్యభిచారం కాదా.?

### జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పాటూ మొత్తం కల్వకుంట్ల కుటుంబం చేసేదంతా రాజకీయ వ్యభిచారమేనని రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. పట్టణంలోని జువ్వాడి భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో డబ్బుకు అమ్ముడుపోయి దొంగ ఓటు వేశాడని అప్పటి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్ రావునే కేసీఆర్ పార్టీ నుండి బహిష్కరించడంతో ఇది మీరు చేసిన రాజకీయ వ్యభిచారం కాదా అని ప్రశ్నించారు. గతంలో రాష్ట్ర శాసన సభకు ఎన్నికైన కాంగ్రెస్, టీడీపీ, కమ్యూనిస్టు, బీఎస్పీ పార్టీలకు చెందిన శాసన సభ్యులను పార్టీ ఫిరాయింపుల ద్వారా మీ పార్టీలో చేర్చుకొని రాజకీయ వ్యభిచారానికి పాల్పడ్డారా లేదా అన్నారు. హత్య రాజకీయాలకు పాల్పడింది బీఆర్ఎస్ పార్టీ నాయకులేనని ఇందుకు నిదర్శనంగా గతంలో కోరుట్ల పట్టణంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్‌పై హత్యా ప్రయత్నం చేసింది మీ ప్రభుత్వ హయాంలోనేనని, మంథని పట్టణానికి చెందిన భార్యభర్తలు హైకోర్టు న్యాయవాదులను పట్టపగలు నడిరోడ్డుపై దారుణంగా హత్య చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే కాదని నిలదీశారు. ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ఇప్పటికైనా మీ తండ్రిని కేసీఆర్‌ఎందుకు పార్టీ నుండి బహిష్కరించారో జగిత్యాల జిల్లా ప్రజలకు చెప్పే ధైర్యం ఉందాని సూటిగా ప్రశ్నించారు. ఈ సమావేశంలో నాయకులు ఆడెపు మధు, అంతడుపుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర వస్తువుల పంపిణీ

కోరుట్ల, ప్రభాతవార్త

మండలంలోని తిమ్మాయిపల్లె గ్రామానికి చెందిన వడ్డెర కాలనీలో నివసిస్తున్న దండుగుల సీతారాం (58) అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. నిరుపేద కుటుంబం కావడంతో దహన సంస్కారాలు కూడా చేయలేని పరిస్థితి ఉండడంతో మన ఉదయం ఫౌండేషన్ సభ్యులను మృతుని భార్య ఎర్రవ్వ సహాయం చేయాలని ప్రార్థించింది. మన ఉదయం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం 25కిలోల బియ్యంతో పాటూ 15రకాల నిత్యావసర వస్తువులను, వెయ్యి రూపాయాలను ఆర్థికంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పంచతి బాలరాజు, దొంతి మధు, పల్లపు సంతోష్, పంచతి అరవింద్, ఉడుత మనోజ్, గజ్జాల సాయి తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక సేవతో పెళ్లిరోజు పుట్టినరోజు వేడుక

### -నిరుపేద మహిళకు నిత్యవసర సరుకులు సహాయం

బీర్‌పూర్, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం తుంగూర్ గ్రామానికి చెందిన పోన్న మల్ల అన్నమ్మ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ తీవ్ర ఆర్థిక పరిస్థితులతో ఇబ్బంది పడుతున్నారని తన గల్ఫ్ మిత్రుల ద్వారా తెలుసుకున్న గ్రామానికి చెందిన ఆడేపు వెంకటేష్, సౌమ్య దంపతులు తమ వివాహ వార్షికోత్సవం, పుట్టినరోజు సందర్భంగా అన్నమ్మ కుటుంబానికి ఒక నెలకు సరిపడా నిత్యవసర సరుకులను సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా సామాజిక గల్ఫ్ సేవకులు వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తమ వివాహ వార్షికోత్సవం, తన పిల్లల పుట్టినరోజు సందర్భంగా ఎవరికైనా పేదవారికి కష్టాల్లో ఉన్న వారికి సహాయం చేసే అలవాటు ఉందని గతంలో హెల్పింగ్ ఆర్మీ ఫౌండేషన్ ద్వారా ప్రతిసారి సహాయం చేశామని అన్నారు. ఆడేపు వెంకటేష్, ఆడెపు వినయ్, గుడిసె ప్రశాంత్‌యాదవ్, గుడిసె ప్రభాకర్‌యాదవ్, కందుకూరి మనోజ్, పొన్నమల్ల నాగరాజు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## లాజిస్టిక్స్ సర్వీస్ ద్వారా వినయోగించుకోవాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

హైదరాబాద్‌లో హోమ్ డెలివరీ సర్వీసును టీజీ ఆర్టీసీ లాజిస్టిక్ సర్వీస్ ద్వారా ప్రారంభించబడిందని కరీంనగర్ రీజినల్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ రామారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఉండే బంధుమిత్రులకు, పిల్లలకు కార్గో సర్వీస్ ద్వారా హోమ్ డెలివరీ బుకింగ్ చేసుకోవచ్చన్నారు. హోం డెలివరీ సర్వీస్ ప్రతి ఒక్క జిల్లా, మండల కేంద్ర కార్గో సర్వీస్ కార్యాలయం నందు అందుబాటులో ఉన్నాయని, ఈ సర్వీస్ ద్వారా ఈ వస్తువులను వేగంగా, భద్రంగా చేరవేయబడుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రైతులు పొలాల వద్ద స్టార్టర్లు, కెపాసిటర్లు నాణ్యత చూసుకోవాలి

### - ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ సాలీనా నాయక్

మేడిపల్లి, ప్రభాతవార్త



రైతులు పొలాల వద్ద స్టార్టర్లు, ఫీజులు, స్టార్ట్ డబ్బా, కెపాసిటర్లు నాణ్యత ఉండేలా చూసుకోవాలని ఎన్‌పీడీసీఎల్ జగిత్యాల ఎస్ఈ సాలీనా నాయక్ అన్నారు. మేడిపల్లి, భీమారం మండలాల్లోని కాచారాం, వెంకట్రావ్‌పేట్ గ్రామాల్లో పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరెంట్ లోఓల్టేజీ సమస్య రాకుండా ప్రతి రైతులు కెపాసిటర్లు అమర్చుకోవడం తప్పనిసరియని సూచించారు. విద్యుత్ సమస్యలుంటే అధికారులకు తెలిపి పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి డీఈ గంగారాం, కోరుట్ల రూరల్ ఏడీఈ రఘుపతి, ఏఈ అశోక్, ఏఈ అర్జున్, సబ్ ఇంజనీర్ ఎక్కలదేవి హరిప్రసాద్, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా స్థాయి కబాడ్డీపోటీలకు అల్లీపూర్ విద్యార్థిని

రాయికల్, ప్రభాతవార్త



ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి కబాడ్డీ పోటీలకు మండలంలోని అల్లీపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎండి.కామర్ సుల్తానా ఎంపికైంది. జిల్లా స్థాయి అండర్-17బాలికల కబాడ్డీ పోటీల్లో సుల్తానా అత్యంతత ప్రతిభ కనబర్చి ఈ నెల 27న రాజన్న సిరిసిల్లా జిల్లా కోడూరుపాకలో జరిగే ఉమ్మడి కరీంనగర్ జిల్లా కబాడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ తెలిపారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికై విద్యార్థినిని గ్రామస్థులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

# దేవస్థానానికి చెందిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

### ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి లక్ష్మినరసింహ స్వామి దేవస్థానానికి చెందిన అభివృద్ధి పనులను గడువులోపు పూర్తి చేయాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు.స్థానిక ఆలయ అభివృద్ధి పనులపై శనివారం దేవస్థానం కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌తో కలిసి దేవాదాయ శాఖ ఇంజనీరింగ్ అధికారులు, ఇతర అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ విధి నిర్వహణలో అధికారులు జాప్యం చేస్తే గనుక వారికి నోటీసులు అందించాలని ఆదేశించారు. దేవస్థానంలో నిర్వహిస్తున్న అన్నదానం విషయంలో నాణ్యతను పాటించాలని సూచించారు.దేవస్థానం అభివృద్ధిలో భాగంగా స్థల సేకరణ ప్రక్రియలో కొందరు కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందేనని,కోర్టుకు సంబంధించిన కేసులను వీలైనంత తొందరగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అదే విధంగా యజమానులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు.ఆలయానికి సంబంధించి వివిధ అభివృద్ధి పనుల కోసం రూ.50 కోట్లతో అంచనా వేసి ఇచ్చినట్లయితే వీటికోసం సిఎం దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.భక్తుల సౌకర్యం కోసం ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అంతకుముందు దేవాల యాన్ని దర్శించుకొని స్వామివారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, తహశీల్దార్ కృష్ణచైతన్య,దేవస్థానం ఈవో శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పశువుల ఆసుపత్రిలో రెబీస్ వ్యాక్సిన్ లేక రైతుల ఇక్కట్లు

### 6 నెలల నుండ అందుబాటులో లేని రేబీస్ వ్యాక్సిన్లు

బీర్‌పూర్,ప్రభాతవార్త :


జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలో 15 గ్రామాలను కలుపుకొని తుంగూర్ గ్రామంలో ఏకైక ప్రాథమిక పశువైద్య కేంద్రం ఉంది.ప్రాథమిక పశు వైద్య కేంద్రం పేరుకే అన్నట్లు జంతువులు,పాడి పశువులు కుక్కకాటుకు గురైతే రేబీస్ వ్యాక్సిన్లు గత ఆరె నెలల నుండి అందుబాటులో ఉండట్లేదని రైతులు తెలుపుతున్నారు.ఇటీవల కాలంలో మండలంలోని అన్ని గ్రామంలో కుక్కల బెడద ఎక్కువ అయిన విషయం ప్రతి అధికారికి తెలిసిందే.కుక్క కాటుకు గురై ఇటీవల కాలంలో పెంపుడు జంతువులు మేకలు మరణించిన సంఘటనలు చాలా ఉన్నాయి.కొద్ది రోజుల క్రితం కండ్లపల్లి గ్రామంలో పిచ్చికుక్కల దాడిలో పాడిపశువులు గాయపడగా వాటికి చికిత్స చేపించడానికి తుంగూర్ గ్రామంలోని ప్రాథమిక పశువైద్య కేంద్రానికి వెళ్లగా కుక్క కాటుకు సంబంధించిన రేబిస్ వ్యాక్సిన్లు అందుబాటులో లేవని డాక్టర్లు తెలుపగా రైతులు తమ సొంత ఖర్చులతో ప్రైవేట్ మెడికల్ షాప్‌లలో 300 నుండి 800 వరకు ఖర్చు చేసి ఇంజక్షన్లు కొని తెచ్చుకున్నామని తెలిపారు.ఇలా వ్యవసాయం చేసుకునే పేద రైతులకు అధిక మొత్తంలో ధరలు చెల్లించి మందులు కొనే స్తోమత లేక కొన్నిసార్లు నాటు వైద్యాలు చేపించడం వలన పశువులు చనిపోయిన సంఘటనలు చాలా ఉన్నాయి అని తెలిపారు.అసలు వెటర్నరీ హాస్పిటల్‌లో రేబీస్ వాక్సిన్లు అందుబాటులో ఉండకపోవడానికి కారణం ఏంటని రైతులు,ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు మండల వెటర్నరీ హాస్పిటల్ ప్రధాన వైద్యులు బీర్‌పూర్ మండలంలోని రేబీస్ వాక్సిన్‌ల కొరత మీద దృష్టి సారించి సాధ్యమైనంత తొందరగా అందుబాటులో ఉంచితే రైతులకు గొప్ప మేలు చేసిన వారు అవుతారని మండల ప్రజలు రైతులు వేడుకుంటున్నారు.రేబీస్ వాక్సిన్‌ల కొరత గురించి వెటర్నరీ హాస్పిటల్ ప్రధాన వైద్యులు సునీల్‌ను వివరణ కోరగా ఈ విధంగా తెలిపారు.

### తగినంత రేబీస్ వాక్సిన్ కోట మండలానికి రావట్లేదు

మండలానికి కావాల్సినంత రేబీస్ వాక్సిన్ తమకుపై నుండి రావడం లేదని వచ్చిన వాక్సిన్ మే నెలలోనే అయిపోయిందని,అప్పటి నుండి వాక్సిన్లు రావట్లేదని అందుబాటులో లేవని వాక్సిన్ల కొరత గురించి అధికారులకు తెలియజేశామని త్వరలో అందుబాటులో ఉండే విదంగా చూస్తామని తెలిపారు.

# భూనిర్వాసితుల కల సాకారం

వెల్గటూర్,ప్రభాతవార్త :



శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ముంపు భూనిర్వాసితుల 20 ఏళ్ల కల నెరవేరిందని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.శనివారం చెగ్యాం గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై ప్రభుత్వం నుండి మంజూరైన 126 కుటుంబాలకు 18 కోట్ల రూపాయల చెక్కులను ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్‌లు కలిసి చెగ్యాం గ్రామంలో భూ నిర్వాసితులకు అందజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ భూనిర్వాసితుల సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని సిఎం,మంత్రులతో కలిసి విచారించగా సానుకూలంగా స్పందించి భూనిర్వాసితులకు మంజూరైన 18 కోట్ల రూపాయలు చెక్కులను నిర్వాసితులకు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఎన్నికల్లో హామీ ఇచ్చిన పథకాలతో ముందుకెళ్తున్న తరుణంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఓర్వలేని తనంతో బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.గ్రామంలో ఇల్లులేని వారికి ఇండ్ల స్థలాలను అందజేస్తామని ప్రజలకు విప్ హామీ ఇచ్చారు.బిఆర్‌ఎస్ ప్రభుత్వం పాలనలో ఉన్నప్పుడు భూనిర్వాసితుల సమస్యలు మంత్రికి గుర్తుకు రాలేదా అని పేర్కొన్నారు.ప్రతిపక్ష నాయకులు తప్పుడు మాటలు మానుకోవాలని ఈ సందర్భంగా విప్ హెచ్చరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో భూనిర్వాసితుల పెండింగ్ సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని అన్నారు. ప్రజాప్రతినిధులు,నాయకులు,పలు శాఖల అధికారులు ఉన్నారు.

# వరిదాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ గ్రామం లింగంపేటలో ప్యాక్స్ ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పండిన పంట ఉత్పత్తులు కొనుగోలు కావాలంటే కొనుగోలు కేంద్రాలు ఉండాలి.జగిత్యాల నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని సమస్య ఉంటే రైతులు కేంద్రాల బాద్యులు తన దృష్టికి తీసుకురావాలని కోరారు.వడ్లను మద్దతు ధరకు కొనుగోలు సన్నవడ్లకు 500 బోనస్ ప్రత్యేక కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.టార్ఫలిన్ సంచులు అందుబాటులో ఉంచాలని,బస్తీ దవాఖానా ఏర్పాటుకు మంజూరు అయిందని త్వరలో పనులు ప్రారంభిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి సిఈవో వేణు,నాయకులు గిరి నాగభూషణం,అడువాల లక్ష్మణ్,శ్రీనివాస్‌రెడ్డి,తుర్క రాజీరెడ్డి,శ్రీనివాస్,పవన్,చిరంజీవి,ప్రవీణ్,కిషోర్,రాకేష్,దామోదర్,ప్రణయ్, గంగారాం,పాక్స్ సిబ్బంది నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## 102 సేవలను వినియోగించుకోవాలి

గొల్లపల్లి,ప్రభాతవార్త :



గర్భిణీ స్త్రీలు,బాలింతలు 102 వాహన సేవలను వినియోగించుకోవాలని జగిత్యాల జిల్లా 102 వాహన ప్రోగ్రాం మేనేజర్ ఎస్‌కె సలీం అన్నారు.ఉత్తమ సేవలందిస్తున్న గొల్లపల్లి మండల పైలెట్ జుంజుపెల్లి అరుణ్ కుమార్‌ను ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు,ప్రోగ్రాం మేనేజర్ ఎస్‌కె సలీంలు అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 102 వాహనం బాలింతలకు,గర్భిణీ స్త్రీలకు వరం అని అమ్మకు ఆత్మీయతతో బిడ్డకు ప్రేమతో అనే నినాదంతో ప్రభుత్వం 102 వాహనాన్ని ప్రారంభించిందని ఈ వాహనాన్ని ఎంతోమంది బాలింతలు,గర్భిణీలు రవాణా సౌకర్యానికి ఉపయోగించుకుంటున్నారన్నారు.గర్భిణీ స్త్రీలను ప్రసవ అనంతరం తల్లి బిడ్డలను క్షేమంగా వారి ఇంటి వద్ద దింపుతారన్నారు.పేద,మధ్య తరగతి వారు 102 వాహన సౌకర్యాన్ని ఎంతగానో ఉపయోగించుకుంటున్నారని గర్భం దాల్చిన నుండి వారి గ్రామంలో ఉన్నటువంటి ఆశా కార్యకర్తల ద్వారా జగిత్యాల,గొల్లపల్లి ప్రభుత్వ హాస్పిటల్‌కు తీసుకువచ్చి రక్తపరీక్షలు నిర్వహించి వారి స్వస్థలాలకు చేర్చడం జరుగుతుందన్నారు.102 అంబులెన్స్ సేవలను అందరూ వినియోగించుకోవాలని కోరారు.అభినందించిన వారిలో డాక్టర్స్ 102 ఈఎంఈ రాము ఉన్నారు.

## వెనుగుమట్లలో పశువులకు టీకాలు పంపిణీ

గొల్లపల్లి,ప్రభాతవార్త :

జిల్లా పశువైద్య,పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొల్లపల్లి మండలం వెనుగుమట్ల గ్రామంలో పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను ఇంచార్జ్ పశువైద్య అధికారిణి డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది వైరస్ వల్ల వచ్చే అంటు వ్యాధి అని వ్యాధి సోకిన పశువు నుండి మరొక పశువుకు గాలి ద్వారా వ్యాప్తి చెందుతుందని,ఈ టీకా వల్ల పాల ఉత్పత్తి తగ్గడం,గర్భస్రావం జరగవని అపోహలు మాని కేంద్ర ప్రభుత్వ ఆర్థికసాయంతో నిర్వహిస్తున్న ఈ ఉచిత టీకాల కార్యక్రమాన్ని రైతులందరూ తమ పశువులకు వినియోగించుకొని వ్యాధి నిర్మూలనకు సహాయపడాలని మనీషా పటేల్ కోరారు.ఈ కార్యక్రమంలో పశువైద్యశాల అసిస్టెంట్లు సంధ్య,మధుమోహన్,సిబ్బంది నర్సయ్య,అజీజ్,గోపాలమిత్ర, శ్రీకాంత్, నరహరి,పాడి రైతులు పాల్గొన్నారు.

## యువత పాలన చేసే నాయకులుగా ఎదగాలి

గొల్లపల్లి,ప్రభాతవార్త :



నేటి యువత జెండాలు మోసే,జెండాలు కట్టే బానిసలుగా కాకుండా పాలన చేసే నాయకులుగా ఎదగాలని బిజెపి మండల అధ్యక్షుడు కట్ట మహేష్ అన్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద పార్టీగా బిజెపి అవతరించిందని దేశ రక్షణే లక్ష్యంగా పనిచేస్తున్న ఏకైక పార్టీ బిజెపి అని అన్నారు.నేటి తరం నాయకులు ధనార్జనే ధ్యేయంగా వారి స్వార్థం కోసం పనిచేస్తున్నారని కానీ అందుకు భిన్నంగా బిజెపి నాయకులు దేశ రక్షణ కోసం ముందుకు వెళుతున్నారని వారి స్ఫూర్తితో యువత రాజకీయాల్లోకి రావాలని సూచించారు.రానున్న స్థానిక ఎన్నికల్లో యువతకే బిజెపిలో అవకాశాలు ఎక్కువ ఉన్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో యువమోర్చ అసెంబ్లీ కన్వీనర్ కొక్కు లక్ష్మణ్,యువ మోర్చా మండల అధ్యక్షుడు లక్కకుల వెంకటేష్,మండల ఉపాధ్యాక్షులు సిలివేరి సత్యం,భీమ మహేష్,సిద్దుల రాజేశం,వనపర్తి రాజేంధర్,బిజెవైఎం పట్టణ అధ్యక్షులు సంగె కళ్యాణ్,ఆర్టీఐ సెల్ కన్వీనర్ తిరుపతి,నాయకులు శ్రీనివాస్, చెందు,మల్లయ్య,రాజన్న,గంగరాజాం పాల్గొన్నారు.

# తరచూ ప్రమాదాలతో రక్తమోడుతున్న వెల్లుల్ల రహదారి

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త : ప్రమాదాల నియంత్రణ కోసం ఏర్పాటు చేయాల్సిన స్పీడ్ బ్రేకర్స్ లేక ప్రమాదాలతో తరచూ వెల్లుల్ల రహదారి రక్తమోడుతుందని మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతక్క ధ్వజమెత్తారు. ఆమె శనివారం హైదరాబాద్ నుండి చరవాణి ద్వారా మెట్‌పల్లిలోని స్థానిక విలేకరులతో మాట్లాడారు. శుక్రవారం వెల్లుల్ల ఎల్లమ్మ సమీపంలో జరిగిన ద్విచక్ర వాహనాల ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన దానిపై ఆమె ఆవేదన వ్యక్తం చేస్తూ జరిగిన సంఘటనపై విచారణ వ్యక్తం చేశారు. రహదారిపై ప్రమాదాల నివారణ కోసం ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టినప్పటికీ అధికారుల నిర్యక్ష్యం ప్రమాదానికి కారణమవుతుందని అన్నారు. రహదారులపై ప్రమాదాలను అరికట్టడానికి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత ఆర్అండ్‌బీ అధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రసిద్ధిగాంచిన ప్రముఖ వెల్లుల్ల ఎల్లమ్మ దేవాలయాన్ని రాష్ట్రంలోని నలుమూలల నుండి ప్రతి మంగళవారం వేలాదిగా భక్తులు దర్శించుకుంటారని, దీంతో పాటు మెట్‌పల్లి, ఆత్మకూర్ రహదారిపై నిత్యం వందల కొద్ది వాహనాలు నడవడమే గాక వెల్లుల్ల మార్గం గుండా భీమ్‌గల్ వరకు ఎంతో మంది ప్రయాణిస్తుంటారని తెలిపారు. నిత్యం రద్దీగా ఉండే ఇలాంటి రహదారిపై గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనువైన చోట స్పీడ్ బ్రేకర్‌లు ఏర్పాటు చేయకుండా గాలికి వదిలేయడంతో ప్రజలు మృత్యువాత పడుతున్నారని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వ హయంలో వెల్లుల్ల రోడ్డును రిపేర్ల పేరిట నాసిరకమైన పనులు చేపట్టి కాంట్రాక్టర్‌లు డబ్బులు దండుకున్నారని ఫలితంగా ప్రయాణించడానికి వీలు లేని వెల్లుల్ల రోడ్డుపై ప్రయాణాలు చేస్తూ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనికి ప్రస్తుత స్థానిక ఎమ్మెల్యే సంజయ్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. నిత్యం రాకపోకలతో రద్దీగా ఉండే వెల్లుల్ల ఎల్లమ్మ సమీపంలో ప్రమాదాల నివారణకు అనువైన చోట స్పీడ్ బ్రేకర్ ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేసి అధికారులు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని అలాగే స్థానిక ఎమ్మెల్యే ఉత్సవ విగ్రహంలా మారకుండా ప్రమాదాలకు కారణమవుతున్న వెల్లుల్ల ఎస్ఆర్ఎస్‌పీ ప్రధాన వంతెనపై సైడ్ వాల్స్ నిర్మించాలని వంతెనకు సమీపంలో రాత్రిపూట వెలగకుండా ఉన్న హైమాస్ లైట్‌ను పునరుద్దరించాలని కోరారు.

# నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్ళడానికి కృషి చేస్తా

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



వేములవాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్ళడానికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి బద్ది పోచమ్మ ఆలయం వరకు సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హజరై మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవి, బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ లతో కలిసి భూమి పూజను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాజన్న ఆలయం నుంచి బద్దిపోచమ్మ ఆలయం వెళ్ళే రహదారి భక్తుల సౌకర్యార్థం సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించుకోవడం సంతోషమని, రాజన్న ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. వేములవాడ పట్టణంతో రాజన్న ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని, వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటి గా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని, వేములవాడ పట్టణంలో ప్రధాన రహదారి పై ఆగిపోయిన బ్రిడ్జీల నిర్మాణానికి భూ సేకరణ కోసం ఇటీవల 6 కోట్ల 96 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. త్వరలోనే బ్రిడ్జీ నిర్మాణ పనులు ప్రారంభం అవుతాయని, పట్టణ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని, త్వరలోనే వేములవాడలో సిఎం రేవంత్ రెడ్డి పర్యటన ఉంటుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఒకే యారన్ డిపో మంజూరై 50 కోట్లతో వేములవాడ కు కేటాయించడం సంతోషకరమని, గతంలో యారన్ కావాలంటే ఇతర రాష్ట్రాలకు వెళ్ళవలసిన పరిస్థితి ఉండేదని అన్నారు. దీని వల్ల మన ప్రాంతంలో ఉపాధీ మెరుగవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు ఉన్నారు.

## తహశీల్దార్‌ను కలిసిన రెడ్డి సంఘం నాయకులు

బోయినిపల్లి, ప్రభాత వార్త: బోయినిపల్లి మండల నూతన తహశీల్దార్ గా బాధ్యతలు తీసుకున్న కాలే నారాయణ రెడ్డిని తడగొండ గ్రామరెడ్డి సంఘం ఆధ్వర్యంలో శనివారం మర్యాదపూర్వకంగా రెడ్డి సంఘం నాయకులు కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం గ్రామ అధ్యక్షులు, మార్కెట్ కమిటి డైరెక్టర్ గుడి శేఖర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ గుడి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్, అమిదల లక్ష్మారెడ్డి, గోగురి చంద్రారెడ్డి, గుడి మల్లారెడ్డి, వంచ వీరారెడ్డి, గోగురి తిరుపతి రెడ్డి, వంచ కనకరెడ్డి, గోగురి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాశి స్విఫ్ట్ పత్తి ప్రదర్శన క్షేత్రం

బోయినిపల్లి, ప్రభాత వార్త: బోయినిపల్లి మండలం రాశి సీడ్స్ నూతన పత్తి రకం రాశి స్విఫ్ట్ బిజి 2 ఫీల్డ్ పలు గ్రామంలో గూడూరి తిరుపతి రెడ్డి అనే రైతు చేనులో పత్తి ఫీల్డ్ డే క్షేత్ర ప్రదర్శనను రాశి సీడ్స్ వారు ఏర్పాటు చేశారు. రాశి స్విఫ్ట్ ఎక్కువ కాలంలో ఎక్కువ దిగుబడించే హైబ్రిడ్, రసం పీల్చు పరుగులను పచ్చ దోమ, తెల్ల దోమ, తామర పురుగులను సమర్థవంతంగా తట్టుకుందని, పత్తితీత సులభం అని, ప్రస్తుత కాలంలో తక్కువ కాలంలో ఎక్కువ దిగుబడిని ఇచ్చే హైబ్రిడ్ రాశి స్విఫ్ట్ అని టిఎస్ఎం వెంకట రమణ రెడ్డి రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాశి సీడ్స్ టెరిటరి సేల్స్ మేనేజర్ వెంకట రమణ రెడ్డి, తాజా, మాజీ సర్పంచ్ వెల్మ నాగిరెడ్డి, కర్షక మ్యాక్స్ సొసైటి చైర్మన్ ఏవన్ రెడ్డి, డీలర్లు మార్కొండ రవి కిరణ్, వరాల రవి, పిఓ కేసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, వెంకట్రావుపల్లి, గుమ్లాపూర్, దేశాయిపల్లి గ్రామాలకు చెందిన సుమారు 200 మంది రైతులు పాల్గొన్నారు.



## నర్సింగాపూర్‌లో ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండలం నర్సింగాపూర్ గ్రామంలో శనివారం ఎస్ఎస్ - 9వ ట్రాన్స్ ఫార్మర్ అధికంగా లోడ్ ఉన్నందున రైతులు ఇబ్బంది పడుతున్నారని బోయినిపల్లి సెస్ ఏఈ బోయినిపల్లి కి, సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్ దృష్టికి రాగానే అదనంగా 63 కెవిఏ సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్ ను సాంక్షన్ చేశారు. ఇందుకు క్షేత్ర స్థాయిలో పనులు పూర్తి చేసి 15 మంది రైతులకు 54 హెచ్‌పి లు ఎటువంటి ఇబ్బంది కలగకుండా నాణ్యమైన విద్యుత్ ని అందించాలని శనివారం ట్రాన్స్‌ఫార్మర్ ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్, సెస్ ఏఈ ప్రశాంత్, నర్సింగాపూర్ గ్రామ ప్రతినిధులు సంపత్ రావు, రమేష్, సెస్ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## బిడి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

మల్యాల, ప్రభాత వార్త: బిడి కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి కోరారు. శనివారం మల్యాల మండల కేంద్రంలో ఏఐటియూసి ఆధ్వర్యంలో బిడి కార్మిక సంఘం జిల్లా 2వ మహాసభ కార్యక్రమానికి హాజరయ్యారు. అంతకుముందు మల్యాల బ్లాక్ చౌరస్తా వద్ద జెండా ఎగురవేసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బిడి కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బాలరాజ్, జిల్లా అధ్యక్షురాలు శాంత, నాయకులు ముక్రం, మౌలానా, గోవర్ధన్, సమ్మయ్య, భూమయ్య, రాములు, అశోక్ పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

## పోలీస్ అమరవీరుల జ్ఞాపకార్థం సైకిల్ ర్యాలీ

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



అక్టోబర్ 21వ తేదీన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని అమరవీరుల జ్ఞాపకార్థం మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి విద్యార్థులతో కలిసి శనివారం పట్టణంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఉదయం పట్టణంలోని నిఖిల్ భరత్ స్కూల్ నుండి సుమారు 100 మంది విద్యార్థులతో పోలీస్ సిబ్బంది సైకిల్ ర్యాలీ ప్రారంభించి, పాత బస్టాండ్ మీదుగా బస్ డిపో వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రజలకు పోలీసు సేవలు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, మెట్‌పల్లి ఎస్ఐ రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గల్ఫ్ మృతుల కుటుంబాలను పరామర్శించిన జువ్వాడి

మెట్‌పల్లి, ప్రభాతవార్త :



మెట్‌పల్లి పట్టణానికి చెందిన, మండలంలోని వేంపేట గ్రామానికి చెందిన వ్యక్తులు గల్ఫ్ దేశాల్లో మృతి చెందగా.. వారి కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శనివారం పరామర్శించారు. వేంపేటకు చెందిన మారంపల్లి సుధీర్ మూడు రోజుల క్రితం బెహరాన్‌లో అప్పుల బాధ భరించలేక ఆత్మహత్య చేసుకోగా.. కృష్ణారావు గ్రామంలోని మృతుని ఇంటికి వెళ్ళి.. తొందరలోనే మృతదేహాన్ని స్వగ్రామం తెప్పిస్తామని, ప్రభుత్వ పరంగా సుధీర్ కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, మాజీ ఉపసర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రాజారెడ్డి, మారంపల్లి మురళీ, మారంపల్లి రమేష్, పల్లి శేఖర్ గౌడ్, షేక్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్‌ను కలిసిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్

సుల్తానాబాద్, ప్రభాతవార్త. పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియమితులైన అంతటి అన్నయ్య గౌడ్, తన సతీమణి సుల్తానాబాద్ మాజీ సర్పంచ్ అంతటి పుష్పలతతో శనివారం ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌ను ఆయన నివాసంలో అన్నయ్య కుటుంబ సమేతంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి సన్మానించి, పూలబొకే అందజేశారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా తన నియామకానికి సహకరించినందుకు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కు అంతటి అన్నయ్య గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు అంతటి లక్ష్మణ్, అంతటి అభినయ్ ఉన్నారు.

# కెటిఆర్‌ను విమర్శిస్తే సహించేది లేదు

**- బిఆర్ఎస్ నేత మాట్ల మధు**

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో బిఆర్ఎస్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్ల మధు మాట్లాడుతూ కెటిఆర్‌పై కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను ఖండించారు. పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో మేం అభివృద్ధి చేస్తే, పది నెలల మీ పాలనలో ప్రజలను ఆగం చేస్తున్నారని ఆరోపించారు. సిరిసిల్లలో కెటిఆర్ చేసిన అభివృద్ధికి మించి మీరు అభివృద్ధి చేసి విమర్శలు చేస్తే బాగుంటుందని తెలిపారు. మెప్పు పొందాలని అనవసర ఆరోపణలు చేస్తే, నామినేటెడ్ పదవుల కోసం అడ్డగోలుగా మాట్లాడితే సహించమని పేర్కొన్నారు. సిరిసిల్ల పద్మశాలీలపై ప్రేముంటే యారన్ డిపో సిరిసిల్లకు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. కెటిఆర్‌ను తిట్టడం మానుకొని పని చేయాలని అనాన్నరు. అధికారంలో ఉన్నప్పుడు సమన్వయం పాటించడం నేర్చుకోవాలని అన్నారు. ఆదిలాబాద్ రైతు బహిరంగ సభలో రైతులందరూ కెటిఆర్‌కు బ్రహ్మరథం పడితే కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేక అవాకులు, చెవాకులు పేలుతున్నారని అన్నారు. రైతుల పక్షాన మాట్లాడాం కెటిఆర్ తప్పా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ వచ్చినాక రైతుల కోసం కాళేశ్వరం కట్టి... రైతు బంధు, రైతు బీమా ఇచ్చి అండగా ఉన్నామని అన్నారు. రైతు భవనాలు కట్టి రైతుల గౌరవాన్ని పెంచాం... ఎన్నికల్లో ఇవ్వని హామీలను సైతం అమలు చేసినామని అన్నారు. ఎన్నికల్లో రైతులకు ఇస్తామన్న రూ.500 బోనస్ ఎక్కడని ప్రశ్నించారు. పది సంవత్సరాల్లో మేం అభివృద్ధి చేస్తే పది నెలల్లో ఆగం చేస్తున్నారని అన్నారు. మరోసారి కెటిఆర్‌ను విమర్శిస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొయ్యాడ రమేష్, గుండు ప్రేమ్ కుమార్, అమర్ రావు, నక్క కొమురయ్య, చెన్నమనేని రాజేశ్వర రావు, గుగ్గిళ్ల నరహరి, సుంకంటి రమేష్ తదితరులున్నారు.

## గత ప్రభుత్వ తప్పిదాలు సరిదిద్దుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**-బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అనేక తప్పిదాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సరిదిద్దుతూ సంక్షేమ పథకాలను అమలు పరుస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు. శనివారం గంభీరావుపేట మండలం శ్రీగాథ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఎఎంసీ డైరెక్టర్ కల్వకుంట్ల లక్ష్మణ్‌రావుకు గ్రామస్థులు నిర్వహించిన సన్మాన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో అర్హులకు నామినేటెడ్ పదవులు సిఫార్సు చేస్తే అడ్డగించి కొందరు దొడ్డిదారిన పదవులు తెచ్చుకున్నారని ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులకు న్యాయం జరుగుతుందన్నారు. అందుకు నిదర్శనమే మారుమూల గ్రామంలోని రైతయిన లక్ష్మణ్‌రావుకు డైరెక్టర్ పదవి రావడమన్నారు. గతి తప్పిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని రాష్ట్ర ముఖ్యమంత్రి గాడిలోకి తెస్తుండడాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు బందెల రాజు, కల్వకుంట్ల రంగారావు, వేముల కాశగౌడ్, యాదగౌడ్, ఆకారపు కాశి, వేముల శ్రీనివాస్‌గౌడ్, పర్శ శ్రీనివాస్, కుంబాల నర్సింలు, తిరుపతిరావు, దేవరాజ్, గోపాల్‌రావులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి పేద ప్రజలకు వరం

భీమారం,ప్రభాతవార్త :



భీమారం మండల కేంద్రానికి చెందిన పలువురు ఆనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందగా వారికి ఆర్థిక సాయం కోసం సిఎం సహాయనిధికి ధరఖాస్తు చేసుకున్నారు. వల్లి చిన్నోళ్ల ధర్మయ్యకి 21500,ఒల్లాల గంగుకి 40000,బిళ్ల గంగరాజంకి 32500,పల్లి వెంకట్రాజుకి 47000 రూపాయలు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవతో మంజూరైన చెక్కులను కాంగ్రెస్‌పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బక్కూరి నరేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధిత కుటుంబాలకు అందజేశారు.చెక్కులు అందుకున్న కుటుంబ సభ్యులు ఆది శ్రీనివాస్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు ప్రశాంత్,సంజీవ్,స్వామిరెడ్డి,గండి శ్రీనివాస్,రాజేంధర్,ధ్యావనపల్లి రాకేష్,హైమత్,ప్రదీప్,కార్తీక్‌గౌడ్,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సన్నహాక సమావేశానికి మాలలంతా తరలిరావాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ పిలుపుమేరకు ఆదివారం జిల్లాలోని పెద్దూరు సమీపంలోని కేజీ ఫంక్షన్ హాల్‌లో తలపెట్టిన మాలల సన్నహాక సమావేశానికి పెద్ద సంఖ్యలో తరలిరావాలని మాలమహానాడు నాయకులు పిలుపునిచ్చారు. శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ ఎదుట సమావేశమయ్యారు. ఎస్సీ వర్గీకరణ రద్దు విషయమై ప్రతి గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు అభిప్రాయ సేకరణ నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా కమిటి అధ్యక్షులు తుంగ శివరాజ్ పిలుపు మేరకు ప్రతి గ్రామ కమిటీ సభ్యులు, మండల కమిటి సభ్యులు వివిధ పదవులు అనుభవించిన మాజీ నాయకులు, విద్యార్థులు మేధావులు అధిక సంఖ్యలో హాజరయి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కమిటి బాధ్యులు మల్యాల రాజువీర్, ఎగదండి స్వామి, ఏడబోయిన ప్రభాకర్, బండ రమేష్, గన్నె నాగరాజు, ఎగదండి అర్జున్, పెండల సతీష్, రామస్వామి, రాజు, గడ్డి హరీష్, రాజనర్సులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఫీజు బకాయిలు చెల్లించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ధర్నా

**-విద్యార్థులతో కలిసి రెవెన్యూ ఎదుట బైఠాయింపు**

గంభీరావుపేట, ప్రభాతవార్త:

విద్యార్థులకు చెల్లించాల్సిన స్కాలర్‌షిప్‌లు ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కల్యాణ్‌కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయం ఎదుట బైఠాయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన విద్యార్థుల భవిష్యత్తు మారడంలేదని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు రావాల్సిన స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్‌కు సంబంధించి రూ. 8300 కోట్లు చెల్లించాలన్నారు. విద్యార్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణం అమలు చేసి, ఫీజు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మండల స్థాయి నుండి మొదలుకొని రాష్ట్ర స్థాయి వరకు ఉధ్యమాలు చేపడుతామని హెచ్చరించారు. అనంతరం తహసీల్దార్ లగిశెట్టి భూపతికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కర్ర రాకేష్, అవినాష్, ప్రణయ్, తరుణ్‌తో పాటు పలువురు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.




## మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య ఔదార్యం

**- రెండు నిరుపేద కుటుంబాలకు బియ్యం అందజేత**

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలంలోని గోపాలరావుపల్లె గ్రామానికి చెందిన సగ్గుపాటి వినోద అనారోగ్యంతో మృతి చెందగా, తంగళ్ళపల్లి గ్రామానికి చెందిన జంగపల్లి బాబు అనే యువకుడు గుండె పోటుతో మృతి చెందగా ఇరువురి కుటుంబాలను మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య పరామర్శించి, క్వింటాల్ బియ్యాన్ని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆపదలో ఉన్న రెండు కుటుంబాలకు అండగా నిలిచిన అంతయ్యకు ఇరువురు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ తాడూరు గ్రామ మాజీ సర్పంచ్ సురభి సరిత నవీన్ రావు, బిఆర్ఎస్ నాయకులు గుండు ప్రేమ్ తదితరులున్నారు.

## రక్తదానం చేసిన యువకులు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో తంగళ్ళపల్లి మండలానికి చెందిన యువజన కాంగ్రెస్ సిరిసిల్ల నియోజక వర్గ అధ్యక్షులు చుక్క రాజశేకర్, బిజెవైఎం మాజీ మండల అధ్యక్షులు కోల ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు భరత్ గౌడ్, కూర ప్రణయ్ గుప్త, రంగు తిలక్, సందీప్, రాము, ముద్రకోల లోకేష్, ముకేష్, ననిష్, ప్రేమ్‌లు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన యువకులను పలువురు అభినందించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:


గంభీరావుపేట మండలంలోని పలు గ్రామాలలో సీఎం రిలీఫ్ పండ్ చెక్కులను శనివారం కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. మండల పరిధిలోని మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన ఎం ఇస్మాయిల్‌కు రూ. 25వేలు, లింగన్నపేట గ్రామానికి చెందిన పర్శ స్వామికి రూ. 20వేలు, కొత్తపల్లి గ్రామానికి చెందిన బుల్లి పత్రి అనూషకు రూ.35వేలు, దేవయ్యకు రూ. 27,500వేలు, పల్వంచ నర్సయ్యకు రూ. 27,500ల చెక్కులను అందచేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు హమీద్, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు సతీష్‌రెడ్డి, కాస శ్రీనివాస్, మేడ భాస్కర్, ఎఎంసీ వైస్ చైర్మన్ పాతూరి అంజిరెడ్డి, డైరెక్టర్ అజాం, మాజీ సర్పంచ్ అక్కపల్లి రాజనర్సింహారెడ్డి, నాయకులు గంగి స్వామి, గుర్రం నాగరాజుగౌడ్, దమ్మ శ్రీనివాస్, గౌరి శంకర్, తాజోద్దీన్, నరేష్, ఇర్ఫాన్, ఎల్లయ్య, బాల్‌రెడ్డిలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



# తెలంగాణలో ఒకే పోలీస్ విధానం ఉండాలి

- మాకు డ్యూటీలు వేసి మా సంసారాన్ని కుటుంబాన్ని దూరం చేస్తున్నారని ఆవేదన

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని 17వ బెటాలియంలో పోలీసులు మాకు డ్యూటీలు వద్దని శనివారం బెటాలియం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో ఒకే పోలీస్ విధానం ఉండాలని అన్నారు. మాకు డ్యూటీలు వేసి మాకు మాసంసారాన్ని కుటుంబాన్ని దూరం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమిళనాడు కర్ణాటక రాష్ట్రంలో ఉన్న పోలీస్ విధానాన్ని అమలు పరుచాలని అన్నారు. మాతోని కూలి పనులు చెత్త ఏరే పనులు చెపిస్తున్నారని ఆందోళన వ్యక్త చేశారు. సంబధం లేని పోలీసు డ్యూటీలు వేసి వాగులో ఇసుక, మిషన్ భగీరథ పైపులైన్ పనులు వంటి చెపివండం జరుగుతుందని అన్నారు. మాతో పెద్ద అధికారుల ఇళ్లలో పాచి పనులు బోల్లు తోమడం ఇళ్ల ఉడవడం పిల్లలకి స్కూల్ వంపడం వంటి పనుల చేయడం జరుగుతుందని అన్నారు. మాకు ఈ డ్యూటీలు వద్దు సారు అంటు జిల్లా ఎస్పి



అఖిల్‌మహాజన్ కాళ్లపై పడి తమ బాధను తీర్చాలని కానిస్టేబుల్ వేడుకున్నారు.

# మన్యం వీరున్ని మరిచారు

- పది సంవత్సరాలుగా ఆవిష్కరణకు నోచుకోని అల్లూరి విగ్రహం
- పట్టించుకోని అధికారులు - ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు

**కొనరావుపేట, ప్రభాతవార్త:** స్వాతంత్రోద్యమ చరిత్రలో తెల్ల దొరలకు సింహస్వప్నంగా నిలిచిన పోరాట యోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజును మరిచారు. కొనరావుపేట మండలంలోని కనగర్తి గ్రామంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహం ఏర్పాటు చేసి ఏకంగా పది సంవత్స రాలవుతున్నప్పటికీ ఇప్పటి వరకు విగ్రహాన్ని ఆవిష్కరించడం మాత్రం



మరిచారు. గత పది సంవత్స రాల క్రితం గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎవరూ కూడా ఆ విగ్రహాన్ని ఆవిష్కరించలేదు. విగ్రహం ఏర్పాటు చేసి పది సంవత్స రాలవుతున్నప్పటికీ అల్లూరి విగ్రహ ఆవిష్కరణపై అధికారులు పట్టించుకోకుండా తెరవేసి ఉంచడం పట్ల ప్రజలు, అల్లూరి అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని లాంఛనంగా ఆవిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఆశీర్వదించండి.. నిరుద్యోగుల సమస్యలను పరిష్కరిస్తా

పట్టభద్రుల అభ్యర్థి నరేందర్‌రెడ్డి





**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ఉద్యోగులు, ఉపాధ్యాయులకు నగదు రహిత వైద్యసేవలను, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకు తన వంతుగా కృషి చేస్తానని, రాజ్యాంగంలో కల్పించబడ్డ హక్కులను పట్టభద్రుల దరిచేరుస్తానని, ఒక్కసారి ఓటు వేసి, ఆశీర్వదించండి అంటూ ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి శనివారం జమ్మికుంటలో కాకతీయ విద్యాసంస్థల్లో పర్యటించి, ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేసారు. మొదట జమ్మికుంట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి, గాంధీచౌక్‌లో మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆశేశంగా తరలివచ్చిన విద్యావంతులైన పట్టభద్రులతో కలిసి, పట్టణ పురవీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రచారం నిర్వహించానని, యువత ఉత్సాహంగా ఉందన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు అనుమతులు ఇచ్చే సమయంలో ప్రభుత్వం కఠినతరమైన నిబంధనలను పెడుతుందని, ఈ విషయంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, ఫైర్ సేఫ్టీ, క్రీడ మైదానాలు, నీటి వసతులు, తదితర అంశాలను ప్రభుత్వ పరంగా అందించేందుకు కృషి చేస్తానని నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. రేపు రాబోయే రోజుల్లో ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు మినిమమ్ బేసిక్ సాలరీ (ఎంబిఎస్), అమలు జరిగే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తానని ఆయన అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ, పిజీ కళాశాల యాజమాన్యాలకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను విడుదలకు సహకరిస్తానని నరేందర్‌రెడ్డి హామీ ఇచ్చారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, గెలిపించాలని ఆయన కోరారు. ప్రతి ఒక్క పట్టభద్రుడు నవంబర్ 6లోపు తమ యొక్క ఓటు నమోదును చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మిస్డ్ కాల్ క్యాంపెయినింగ్ ద్వారా ఓటరు నమోదు కార్యక్రమం చేపడుతున్నామని, ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రుల నాయకులు వంజాల శ్రీనివాస్, అర్జున్, చిరంజీవి, రత్నాకర్, సుమంత్‌లతో పాటు వందలాది మంది పాల్గొన్నారు.

**ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డికి ఢిల్లీ ఎఐసిసి నుండి పిలుపు..** కరీంనగర్ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి నరేందర్‌రెడ్డి ఇంత వరకు ప్రచారంలో ముందు వరసులో ఉండడం, విద్యాసంస్థల మూలంగా సుపరిచితుడైన వ్యక్తి కావడం, యువత ఆయనకు వెన్నంటి ఉండడంతో, ఇంటలీజెన్స్ వర్గాలు గత వారం రోజులుగా జరిపిన సర్వేలో పట్టభద్రుల అభ్యర్థుల్లో నరేదర్‌రెడ్డి మొదటి స్థానంలో ఉండడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నరేందర్‌రెడ్డిని నిలపాలన్న రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ సమలోచనల మేరకు శనివారం మధ్యాహ్నం ఢిల్లీ ఎఐసిసి అధిష్ఠానం నుండి అభ్యర్థి నరేందర్‌రెడ్డికి ఫోన్ రావడంతో అప్పటికే ప్రచారంలో నిమగ్నమై ఉన్న నరేందర్‌రెడ్డి, హుటాహుటిన జమ్మికుంట నుండి హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు. సాయంత్రం హైదరాబాద్ నుండి ఢిల్లీకి ఫ్లైట్‌లో చేరుకున్న నరేందర్‌రెడ్డి, రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలను కలిసి బేటి కానున్నారు. అనంతరం ఎఐసిసి పెద్దలను కలిసి తన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసుకుని, పార్టీ టికెట్ తనకే దక్కేలా అందరి ఆశీస్సులు తీసుకుంటానని నరేందర్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## కవ్వంపల్లికి హుజూరాబాద్ ప్రెస్‌క్లబ్ సభ్యుల వినతి



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:** హుజురాబాద్ జర్నలిస్టులకు పంపిణీ చేసిన నివేశన స్థలాల సమస్యను పరిష్కరించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కు హుజురాబాద్ ప్రెస్‌క్లబ్ సభ్యులు శనివారం విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎల్ఎండి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయనకు వినతి పత్రం అందించారు. గత రెండు రోజుల క్రితం ఇదే విషయమై తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు సైతం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కో కన్వీనర్లు కాయిత రాములు, నిమ్మటూరి సాయికృష్ణ లు మాట్లాడుతూ... నివేశన స్థలాలకు సంబంధించి కోర్టు కేసు సమస్యను పరిష్కరించాలని, అలాగే ఈఎస్‌సి సర్టిఫికేట్ ఇప్పించాలని కవ్వంపల్లికి విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సానుకూలంగా స్పందించి హుజురాబాద్ జర్నలిస్టుల నివేశన స్థలాలకు సంబంధించి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో మాట్లాడి పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు.

# అన్నిటికంటే గొప్పదానం రక్తదానం

- రామగుండం సిపి ఎం.శ్రీనివాస్ -
గోదావరిఖని వన్‌టౌన్‌లో రక్తదాన శిబిరం



**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** అన్నిటికంటే గొప్పదానం రక్తదానమని రామగుండం సిపి ఎం.శ్రీనివాస్ అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల (ఫ్లాగ్ డే) సందర్భంగా గోదావరిఖని సబ్ డివిజన్ పోలీస్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ వారి సహకారంతో గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో శనివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.






ముఖ్య అతిథిగా రామగుండం సిపి ఎం.శ్రీనివాస్ హాజరై పోలీసు అధికారులతో కలిసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ అమరవీర జవాన్‌లను స్మరించుకుంటూ అక్టోబర్ 21 నుంచి అక్టోబర్ 31 వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. అందులో భాగంగా కమిషనరేట్ పరిధిలో రక్తదాన శిబిరాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. సకాలంలో రక్తం అందించలేక ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని, రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చని అన్నారు. ఈ శిబిరంలో పోలీసులతోపాటు 200 మంది యువత పాల్గొని ఉత్సాహంగా రక్తదానం చేయడానికి రావడం ఎంతో అభినందనీయమని హర్షం వ్యక్తం చేశారు. సిపి రక్తదానం చేసిన వారికి సర్టిఫికేట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఎసిపి రమేష్, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, టూటౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద రావు, రామగుండం సిఐ ప్రవీణ్ కుమార్, మంథని సిఐ రాజు, గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## భూనిర్వాసితుల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో నష్టపోయిన భూములకు 18 కోట్లు మంజూరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఎల్లంపల్లి ప్రాజెక్టు ముంపులో భాగంగా వెల్గొం గ్రామంలో 126 కుటుంబాలకు 45 మందికి 6,49,46,792 నష్టపరిహార చెక్కులు ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో నష్టపరిహారాన్ని ప్రభుత్వం ద్వారా చేయించడం జరిగిందని, అట్టి చెక్కులను శనివారం పంపిణీ చేయడం జరిగింది. అదే విధంగా 14 కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్, ఎమ్మార్వో, ఎంపిడివో, ఎంఈవో, ఎంసి చైర్మన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థులు



**కరీంగనర్ టౌన్. ప్రభాతవార్త:** కరాటే ఆత్మ రక్షణ క్రీడగా ప్రఖ్యాతి గాంచినదని, పూర్వకాలం నుంచే మాన క్రీడగా ఉందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఏర్పాటు చేసిన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కరాటే క్రీడకు చాలా క్రేజ్ ఉందని, క్రీడ నేర్చుకున్న వారా చాలా ధైర్యంగా ఉంటారని, ఆత్మరక్షణ చేసుకోవచ్చని చెప్పారు. ఈ క్రీడ యొక్క ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులచే ప్రత్యేక శిక్షణ ఇపిస్తున్నామని, వివిధ స్థాయిలలో నిర్వహింన్నటువంటి పోటీలకు ఎంపిక చేయిస్తున్నామని చెప్పారు. గోదావరిఖనిలో నిర్వహించినటువంటి జిల్లా స్థాయి ఎస్‌జిఎఫ్ పోటీలలో పాఠశాలకు చెందిన కె.త్రిషిక, కె.సాత్విక్, అండర్ 17 విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం చాలా గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమలో పాఠశాల ప్రిన్సిపల్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బంది, అధికారులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి





**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** పోలీస్ అధికారులు, సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, వారి ఆరోగ్య పరిరక్షణలో భాగంగా కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్ వారి సహాకారంతో శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైద్య శిబిరానికి ముఖ్య అథిగా హాజరైన ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి విధులు నిర్వహిస్తున్న పోలీస్‌సిబ్బంది ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని, అప్పుడే విధులు సమర్ధవంతంగా నిర్వహించగలరన్నారు. శారీరకంగా మానసికంగా ధృఢంగా ఉండడం అనేది ప్రతి ఒక్క వ్యక్తికి అవసరమని పోలీస్ డిపార్ట్మెంట్‌లో పనిచేస్తున్న అదికారులకు, సిబ్బందికి ఇది చాలా అవసరమని అన్నారు. పోలీసులు రాత్రింభవళ్లు పనిచేయడంతో పాటు ప్రతిరోజు ఎన్నో ఆటంకాలు ఎదుర్కొంటూ అధిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని, సిబ్బందికి మద్దతుగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపులు, యోగ, క్రీడల నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ యొక్క హెల్త్ క్యాంపుకు సహకరించిన మెడికల్ హాస్పిటల్ డాక్టర్స్‌కు జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిబిరంలో 300 మంది పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు బిపి, షుగర్, ఈసిజి, 2డి ఎకో మొదలగు సూపర్ స్పెషాలిటీ వైద్యపరీక్షలు నిర్వహించారుఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీంరావు, డిఎస్పీలు రవీంద్రకుమార్, రఘుచందర్, ఉమా మహేశ్వరరావు, వైద్యులు డాక్టర్ నాగరాజు, డా. వేణుగోపాల్, డా. దిలీప్‌రెడ్డి, డా. ప్రతిష్టారావు, డా. అనీష్, డా. తాహా, డా. హర్షిత్, ఆర్‌ఐలు కిరణ్‌కుమార్, రామకృష్ణ, వేణు, ఐటీ కోర్, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్‌లు శ్రీనివాస్, రఫీక్‌ఖాన్, పోలీస్ సిబ్బంది హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# 27న జిఎన్ సాయిబాబా సంస్మరణ సభ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పౌర హక్కుల నేత, ప్రజాస్వామిక వాది, రచయిత, మేధావి, ఆదివాసీల గొంతుక ప్రొఫెసర్ జిఎన్. సాయిబాబా సంస్మరణ సభను ఈ నెల 27న కరీంనగర్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించడం జరుగుతుందని పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్వి మాదన కుమారస్వామి, తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య తెలిపారు. ఈ మేరకు సంస్మరణ సభ కరపత్రం, పోస్టర్‌ను పెద్దపల్లిలోని బస్టాండ్ సమీపంలో గల అమరవీరుల స్థూపం వద్ద వారు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాయిబాబాను ప్రభుత్వమే హత్య చేసిందని ఆరోపించారు. 90శాతం వైకల్యం, పక్షవాతం, ఇతర 19 రకాల వ్యాధులతో బాధ పడుతున్న మందులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేసిందని అన్నారు. దళితుల పక్షాన, పీడిత ప్రజల పక్షాన, ఆదివాసీలపై ప్రభుత్వాల దమనకాంతకు, ఆపరేషన్ గ్రీన్ హంట్‌కు వ్యతిరేకంగా మాట్లాడినందుకు ప్రభుత్వం కక్ష కట్టిందిన అన్నారు. సాయి బాబా కూతురు ప్రధాన వక్తగా ఉండే ఈ సంస్మరణ సభకు ప్రజలు, ప్రజాస్వామిక




వాదులు, మేధావులు, విద్యార్థులు, రైతులు, రైతు కూలీలు, మహిళా, యువజన, శ్రామిక వర్గ ప్రజలు హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీపతి రాజగోపాల్, నారా వినోద్, బండారి రాజలింగు, బాలసాని రాజయ్య, మల్లేశం, పోగుల శేఖర్, పులిపాక రవీందర్, కొంతం రాజు, కొత్తూరి రవీందర్, భూపల్లి సుధాకర్, బండి శంకర్ గౌడ్, గూల్ల రాజు తదితరులున్నారు.

# రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి

**సన్నరకం ధాన్యానికి రూ.500బోనస్**

**మానకొండూర్ ఏఎంసీ చైర్మన్ మర్రి ఓదెలుయాదవ్**

**మానకొండూర్, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించి ప్రభుత్వ మద్ధతు ధర పొందాలని మానకొండూర్ ఏఎంసీ చైర్మన్ మర్రి ఓదెలుయాదవ్ అన్నారు. శనివారం మండలంలోని జగ్గయ్యపల్లి, ఈదులగట్టెపల్లి గ్రామాలలో హాకా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను మానకొండూర్ ఏఎంసీ చైర్మన్ మర్రి ఓదెలుయాదవ్, వైస్‌చైర్మన్ రామిడి తిరుమల్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ ఓదెలుయాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సన్నరకం వరిధాన్యానికి క్వింటాల్ రూ. 500బోనస్ ప్రభుత్వం అందించనుందని తెలిపారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోవద్దన్నారు. రైతులకు అందుబాటులో ఉండే విధంగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామ గ్రామాన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో క్వింటాల్‌కు ఏ గ్రేడ్ రూ. 2320, బి గ్రేడ్ రూ. 2300 ప్రభుత్వం మద్ధతు ధర కల్పిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి రైతుల అభ్యున్నతి కోసం పాటుపడుతున్నారన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పాకల వందన, మాజీ ఎంపీటీసీ ఎరవేణి రామాంజనేయులు, హాకా డిఎం కృష్ణయ్య, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి. ఇర్ఫాన్, కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త



# "పిడికెడు బియ్యం" వినూత్న కార్యక్రమం

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త** వివేకానంద విద్యానికేతన్ చిన్నారుల 'పిడికెడు బియ్యం' వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. కరీంగనర్ పట్టణంలోని భగత్ నగర్ వివేకానంద విద్యానికేతన్ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న విద్యార్థుల అద్భుత ఆలోచనతో చిన్నారులు చేయి చుయి కలిపి కొంతమంది నిరుపేదల కడుపునింపారు. చిన్నారులు వారి తోచిన విధంగా బియ్యం కూరగాయలు, నిత్యావసర వస్తువులు, డబ్బులు ఇంటి వద్ద నుంచి తల్లిదండ్రుల సహకారంతో సేకరించిన వాటితో వంట చేసి జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో రోగులు, వారి సంబధీకులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమమాన్ని ఉద్దేశించి విద్యాసంస్థల చైర్మన్ కొమురయ్య మాట్టాడుతూ నేటి కాలంలో విద్యార్థులు బాహ్య ప్రపంచం ఎలా ఉంటుంది, సమాజంలో ఉన్నటువంటి వవిధ రకాలైనటువంటి స్థితిగతులను తెలసుకునేలా, బాల్యం నుంచే సేవా దృక్పథాన్ని పెంపొందింప జేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ విథున్ జే మిస్త్రీ, ఏవో తుంగాని సంపత్, వైస్ ప్రిన్సిపాల్ సాగర్, ఉపాధ్యాయులు బి. శ్రీనివాస్, స్నేహ, శ్రావణి, పాల్గొన్నారు.


# తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎస్ఎఫ్ఐ ధర్నా



**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూర్ మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టి, ధర్నా నిర్వహించారు. మండల తహసీల్దార్ రాజేశ్వరికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి అరవింద్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టడం జరిగిందన్నారు. విద్యార్థుల పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను, ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగా సమస్యలు పరిష్కారం చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పరిష్కరించకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు చేస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సుధీర్, రామ్‌చరణ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ నియోజకవర్గ కన్వీనర్ దూడూరి సురేష్

**మానకొండూర్, ప్రభాతవార్త :** బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ మానకొండూర్ నియోజకవర్గ కన్వీనర్‌గా మండల పరిధిలోని చెంజర్ల గ్రామానికి చెందిన దూడూరి సురేష్‌ను నియమిస్తూ సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు జక్కని సంజయ్‌కుమార్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. గ్రామాగ్రామాన బీసీ యువకులను చైతన్య పరుస్తూ, సంఘటితం చేయాలని, బీసీల హక్కుల సాధన కోసం అభివృద్ధికోసం పోరాటం చేయాలని కోరారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జక్కని సంజయ్, జిల్లా కన్వీనర్ చిలకమారి శ్రీనివాస్‌కు సురేష్‌యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ గా జీడి రవితేజ నియామకం



**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:**
హుజూరాబాద్ కోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్న జీడి రవితేజ ను టిపిసిసి లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ గా నియమించడం జరిగింది. అనంతరం జీడి రవితేజ మాట్లాడుతూ... గతంలో ఎన్ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్ లో గత 12 సంవత్సరాల నుండి పనిచేసిన అనుభవంతో పాటు నన్ను గుర్తించి నా నియామకానికి కృషి చేసిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు ఆశీస్సులతో నన్ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ గా నియమించిన లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ అశోక్ గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నాయకుల కోసం పూర్తిస్థాయిలో లీగల్ సెల్ లో అన్ని కేసులు వాదిస్తానని అన్నారు.

## హుజూరాబాద్ వార్త

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించిన కాపు సంక్షేమ సంఘం

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



వేములవాడ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత జమ్మికుంట కు తొలిసారి ఓ ప్రైవేట్ ఫంక్షన్ కు శనివారం హజరు కాగా మున్నూరు కాపు సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇంచార్జీ, రాష్ట్ర కార్యదర్శి పొనగంటి మల్లయ్య ఆధ్వర్యంలో శనివారం జమ్మికుంట మండల కేంద్రంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి ఏబూషి శ్రీనివాస్, కౌన్సిలర్లు పొనగంటి రామ్మూర్తి, మేడిపల్లి రవీందర్, పొనగంటి సారంగం, ధర్మారం సింగిల్ విండో వైస్ చైర్మన్ మేడిపల్లి మొగిళి, నాయకులు ఆకుల నారాయణ, కామిశెట్టి మల్లయ్య, పొనగంటి రవీందర్, పొనగంటి విష్ణు, మధు, రమేష్, తిరుపతి, ఉపేందర్, సతీష్, సురేష్, కుమార్, ఏబూసి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## 100 శాతం రాయితీతో పొద్దుతిరుగుడు విత్తనాలు

### ఏవో భాస్కర్

**ఓదెల, ప్రభాత వార్త:**
100 శాతం రాయితీతో పొద్దుతిరుగుడు విత్తనాలు రైతులకు అందజేస్తామని ఏవో భాస్కర్ పేర్కొన్నారు. ఓదెల మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి బి. భాస్కర్ 100 శాతం సబ్సిడీ పై ప్రొద్దు తిరుగుడు విత్తనాలు రైతులకు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం వంట నూనెల పై డిమాండ్ దృష్ట్యా రైతు సోదరులు నూనె గింజల పంటలు సాగు చేసినట్లు అయితే అధిక ఆదాయం పొందవచ్చునని అన్నారు. టెల్వాన్ టెక్ ఎస్‌యు ఎన్‌హెచ్ 1 అనే హైబ్రిడ్ విత్తనం అందుబాటులో ఉందని అన్నారు. నీరు నిల్వని తటస్థ నేలలు అయిన ఎర్ర, చల్క, రేగడి నేలలు అనుకూలమని, ఈ హైబ్రిడ్ వానాకాలం, యాసంగి సీజన్ లో విత్తు కోవచ్చు అని, యాసంగి లో అక్టోబర్, నవంబర్ మాసాలలో విత్తుకోవచ్చునని,



మండల కేంద్రంలోని రైతు వేదిక లో విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, మరింత సమాచారం కొరకు రైతు సోదరులు వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సంధ్య, రైతులు ఉన్నారు.

## ఉద్యోగుస్థులకు రక్షణ లేకపోతే ఉద్యోగం ఎలా చేయాలి

**హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:**
ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న ఉద్యోగులకు విధి నిర్వహణలో రక్షణ లేకపోతే ఎలా ఉద్యోగం చేయాలని పలువురు ఉద్యోగస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం హుజూరాబాద్ మున్సిపల్ కార్యాలయం ఎదుట వార్డు ఆఫీసర్లు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వనపర్తి జిల్లా కొత్తకోట మున్సిపల్ కార్యాయలంలో వార్డు ఆఫీసర్ జయరామ్ పై జరిగిన దాడి దారుణం అని అన్నారు. ఇలాంటి దాడి సరైన చర్య కాదని, దీనిని ప్రతి ఒక్కరు ఖండించాలని అన్నారు. అహంకారంతో ఉద్యోగి పై దాడి చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త పొగాకు విశ్వేశ్వర్ ను చట్టరీత్యా శిక్షించాలని, అతని పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఆన్ డ్యూటీలో ఉన్న ఉద్యోగస్తులకు రక్షణ ఇవ్వాలని వారు కోరారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ ఎస్. సమ్మయ్యకు వినతి



పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు నలువాల సాయి కిషోర్, గాలి బాలాజీ, పూరెళ్ల మధు, శరత్ కుమార్, రాజు, మమత, చందన, రాజేశ్వరి, లీనా, సమత, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితునికి 1994 - 95 టెన్త్ బ్యాచ్ ఆర్థిక సహాయం

**కమలాపూర్, ప్రభాత వార్త:**



కమలాపూర్ జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో చదివిన 1994 – 95వ బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు తన తల్లిదండ్రుల మరణంతో కష్టాలను ఎదుర్కొంటున్న తమ చిన్ననాటి స్నేహితుడు అట్ల చంద్రమౌళికి ఆర్థిక సహాయం అందించారు. కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన అట్ల ఎల్లయ్య, కొమురమ్మ దంపతులు 20 రోజుల వ్యవధిలో అనారోగ్య సమస్యలతో మృతి చెందడంతో వారి కుటుంబంలో విషాదం నెలకొంది. తమ స్నేహితుడి దీనస్థితిని తెలుసుకున్న 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆర్థికంగా సహకరించాలని నిర్ణయించుకున్నారు. చంద్రమౌళి కుటుంబాన్ని ఆదుకోవడానికి వారు కలిసి రూ. 28000, 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో శోభన్ బాబు, రాంబాబు, చంద్రశేఖర్, సుధాకర్, పున్నం చందర్, కుమారస్వామి, రాజ్ కుమార్, సతీష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. పూర్వ విద్యార్థుల దాతృత్వం, అవసరంలో ఉన్నవారి స్నేహితుడికి ఆర్థిక సహాయం అందించిన చంద్రమౌళి స్నేహితులను, పలువురు అభినందించారు.

## పెండింగ్ స్కాలర్‌షిప్, రియింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

### -- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్

**జమ్మికుంట, ప్రభాత వార్త:**
పెండింగ్ లో ఉన్న స్కాలర్‌షిప్, రియింబర్స్‌మెంట్ లను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ అన్నారు. ఎస్ఎఫ్ఐ జమ్మికుంట మండల కమిటి ఆధ్వర్యంలో శనివారం ఎమ్మార్వో కార్యాలయం ముందు నిరసన తెలిపి పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని ఎమ్మార్వో రమేష్ బాబు కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 6500 పైగా పెండింగ్ లో స్కాలర్‌షిప్, ఫీజు రియింబర్స్‌మెంట్ ఉన్నాయని, విద్యార్థులు, కళాశాలల యజమాన్యాలు అనేక ఇబ్బందులు పడుతున్న కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. వెంటనే పెండింగ్ ఉన్న స్కాలర్ షిప్, రియింబర్స్‌మెంట్ విడుదల చేయాలని, లేని యెడల రానున్న రోజుల్లో



మంత్రుల, ఎమ్మెల్యే కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కలకోట అఖిల్, సందేశ్, సిద్దిక్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై పోలీసుల దాడి

### నలుగురు అరెస్టు.... ఐదుగురు పరార్...

**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:**
కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం రంగాపూర్ గ్రామ శివారులో గత కొంత కాలంగా కొంత మంది నిత్యం పేకాట ఆడుతున్నట్లు గ్రామస్థుల నుండి పోలీసులకు పక్కా సమాచారం రావడంతో శనివారం సాయంత్రం హుజూరాబాద్ టౌన్ సిఐ జి. తిరుమల్ గౌడ్ ఆదేశాల మేరకు ఎస్ఐ యూనస్ అహ్మద్ అలీ సిబ్బందితో కలిసి పేకాట స్థావరం పై ఆకస్మిక దాడి చేశారు. పేకాట ఆడుతున్న తొమ్మిది మందిలో నలుగురు వ్యక్తులు పట్టుబడగా... మరో ఐదుగురు పారిపోయినట్లు సిఐ తిరుమల్ గౌడ్ తెలిపారు. పట్టుబడిన వారి దగ్గరి నుండి నాలుగు సెల్‌ఫోన్ లు, 11,280 రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. పేకాట ఆడుతూ పరారీ అయిన ఐదుగురిలో కొందరు మాజీ ప్రజా ప్రతినిధులు ఉన్నట్లు సమాచారం. ఈ సందర్భంగా సిఐ తిరుమల్ గౌడ్ మాట్లాడుతూ..... హుజూరాబాద్ మండల పరిధిలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు. పత్తాలాట శిబిరం పై దాడి చేసిన పోలీస్ సిబ్బందిని సిఐ అభినందించారు.

# రామగుండం నగర సమగ్రాభివృద్ధికి కృషి

**- త్వరలో రూడా ఏర్పాటుపై ప్రకటన**

**- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం నగర సమగ్రాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. 11వ డివిజన్ ఫైవింక్లయిన్ ఏరియాలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1.43 కోట్లతో నిర్మించనున్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులను ఆయన శనివారం శంకుస్థాపన చేసి శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చిన తరువాత రామగుండం నియోజక వర్గంలో సుమారు రూ.260 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించామని అన్నారు. మరో రూ.300 కోట్ల విలువైన పనులు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సహకారంతో రామగుండం నగరంలో పారిశ్రామికాభివృద్ధి కూడా జరుగుతు న్నదని అన్నారు. సుమారు రూ.8వేల కోట్ల అంచనా వ్యయంతో 800 మెగవాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రం మంజూరు కాగా, మరో హైడల్ ప్రాజెక్ట్ కూడా రామగుండంలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మొత్తం సుమారు 13వేల కోట్ల రూపాయలు రామగుండం నియోజక వర్గంలో ఖర్చు చేయడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని, రామగుండం అర్బన్ డెవలప్‌మెంట అథారిటీ ప్రకటన కూడా నేడో, రేపో వెలువడుతుందని అన్నారు. నగర అభివృద్ధి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ అరుణశ్రీ పూర్తి సహకారం అందిస్తున్నారని ప్రశంసించారు. పదకొండవ డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజశ్విని ప్రకాష్ మాట్లాడుతూ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి కృషి చేసిన శాసన సభ్యులు ఎంఎస్.రాజ్‌ఠాకూర్‌కు కృతజ్ఞతలు



తెలిపారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుతో స్థానిక పేద ప్రజలకు మేలు జరుగుతుందని అన ఆనరు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, రామగుండం నగర కమిషనర్ ఎఫ్ఎసి జె.అరుణశ్రీ, కార్పొరేటర్లు మహాంకాళి స్వామి, ముస్తాఫా, బాలరాజ్‌కుమార్, దొంత శ్రీనివాస్, నాయకులు పెద్దెల్లి ప్రకాష్, పాతపల్లి ఎల్లయ్య, అడ్డాల రామస్వామి, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ప్రమోద్ కుమార్, నగర పాలక సంస్థ సూపరిం టెండింగ్ ఇంజనీర్ శివానంద్, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ రామన్‌తోపాటు స్థానికులున్నారు.

# గొర్రెల పంపిణీ అవకతవకలపై ఎసిబి విచారణ చేపట్టాలి

**- గొర్రెల కాపర్ల సంక్షేమ సంఘం డిమాండ్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.




గొర్రెల పంపిణీలో జరిగిన అవకతవకలు, అవినీతిపై విచారణ చేపట్టాలని గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ అన్నారు. ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఎసిబి విచారణ అటకెక్కిందని, తిరిగి కొనసాగించాలని డిమాండ్ చేశారు. గత నెల సిఎం రేవంత్ రెడ్డి గొర్రెల కాపరి వేల్పుల కుమార్ యాదవ్ ఎన్సీడిసిలో జరిగినటువంటి అవినీతిపై విచారణ చేపట్టాలని ప్రజాదర్బార్‌లో లేఖ ద్వారా ఫిర్యాదు చేసినట్లు, దానికి సిఎం కార్యాలయం స్పందించి పశు సంవర్ధక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీఇ ఆరోపణలకు సంబంధించిన నివేదికను సమర్పించి, ఆధారాలను ఇవ్వాల్సిందిగా కోరారని గుర్తు చేశారు. నివేదిక సమర్పణలో సహకారంగా ఉంటూ గొర్రెల కాపరులు, యాదవులకు, కురుమలకు ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలు, ప్రయోజనాలు అందే క్రమంలో అవినీతికి పాల్పడుతున్న దళారులను ఎండగట్టడం కోసమే గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని, అలాంటి వారికి శిక్ష పడేదాకా పోరాడుతామని పేర్కొన్నారు. గతంలో ఎన్సీడీసీలో జరిగిన అవకతవకలు, అవినీతికి సంబంధించి 2017లో అప్పటి కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి ఎసిబికి నివేదిస్తూ విచారణ చేపట్టాలని కోరడం జరిగిందని, అప్పటి నుంచచి ఇప్పటి వరకు ఆ లేఖపై ఎలాంటి విచారణ, చర్యలు జరగలేదని, వెంటనే చర్యలు చేపడుతూ దోషులకు శిక్ష పడే విధంగా కాంగ్రెస్‌ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సలేంద్ర రాములు యాదవ్, మేకల నర్సయ్య యాదవ్, బత్తిని లక్ష్మణ్ యాదవ్, దాడి చంద్రమౌళి యాదవ్, వేల్పుల కుమార్ యాదవ్, పర్శ సమ్మయ్య యాదవ్ తదితరులున్నారు.

## ఆర్జీ 2లో క్వార్టర్ కౌన్సెలింగ్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని సిఇఆర్ క్లబ్‌లో జిడికె 11వ గని, ఓసిపి 1 ఉద్యోగులలో ఇంత వరకు క్వార్టర్ లేని ఉద్యోగులకు, అదేవిధంగా చేంజ్ ఆఫ్ క్వార్టర్స్ వారికి శనివారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ క్వార్టర్ కౌన్సెలింగ్‌లో 490 క్వార్టర్లకు గాను 276 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, ఇందులో 155 మంది హాజరై, 127 మంది ఉద్యోగులు క్వార్టర్లు తీసుకున్నారు. ఈ క్వార్టర్ కౌన్సెలింగ్‌లో అఫిషియేటింగ్ ఎస్ఓటూజిఎం ఎస్.సంతోష్ కుమార్, ఎఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ శ్యాంసన్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, డివైపిఎం వేణుగోపాల్ తదితరులున్నారు.

## సాఫ్ట్ బాల్ పోటీల్లో గాయత్రి విద్యార్థినీల ప్రతిభ

పెద్దపల్లి, ప్రభాతవార్త.



రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థినీలు అత్యంత ప్రతిభ చూపారు. తెలంగాణ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల వరంగల్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్ షిప్ బాలికలలో పెద్దపల్లిలోని గాయత్రి విద్యానికేతన్‌కు చెందిన అల్లెంకి మహాలక్ష్మి, పడాల హాసిని, లాస్య ప్రియలు తమ ప్రతిభ చూపి ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెం శ్రీనివాస్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, ఉన్నత చదువులు చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకు రావాలని అన్నారు. విద్యార్థినీలకు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపల్ విజయ్, పిఈటి స్రవంతి పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

ఇన్ఫోసెమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరె క్టర్ మహేష్ దినేష్, నరేష్, అంజయ్య, సభ్యులున్నారు.

# పెద్దపల్లి వార్త



పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపుర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## ఆర్థిక పారితోషికాలను ఎందుకు చెల్లించడం లేదు

**- సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం**

**ఉప ప్ర.కా ఆళవంధార్ వేణు మాధవ్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణిలో పదవీ విరమణ చేసిన కార్మికులకు, ఉద్యోగులకు సత్వరమే చెల్లించాలని లాభాల్లో వాటా, దీపావళి బోనస్ ఆర్థిక పారితోషికాలను ఎందుకు చెల్లించడం లేదని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉప ప్రధాన కార్యదర్శి ఆళవంధార్ వేణుమాధవ్ ఒక ప్రకటనలో యాజమాన్యాన్ని ఆయన ఒక ప్రకటనలో ప్రశ్నించారు. గత నెల రోజుల నుంచి సింగరేణి కార్మికులకు, ఉద్యోగులకు, అధికారులకు లాభాల్లో వాటా, దీపావళి బోనస్ యాజమాన్యం చెల్లిస్తుందని, కానీ విశ్రాంత కార్మికులకు, ఉద్యోగులకు మాత్రం వారికిచ్చే నగదు పారితోషికం ఇవ్వడానికి నెలల కొద్ది జాప్యం చేస్తూ, ప్రతి సంవత్సరం ఇదే దంతు కొనసాగిస్తుందని ఆయన ఆరోపించారు. సింగరేణిలో సాంకేతికంగా అభివృద్ధి చెంది, ప్రతి విభాగం కంప్యూటరీకరణ చేసిన తరువాత తోటి సహ ఉద్యోగులకు చెల్లించిన విధంగా, విశ్రాంత ఉద్యోగులకు కూడా లాభాల్లో వాటా, దీపావళి బోనస్ చెల్లించాలని, విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్, ప్రావిడెంట్ ఫండ్, గ్రాట్యూటీ పదవీ విరమణ పొందిన రోజునే చెల్లించాలని ఆయన యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు విశ్వ భారతి విద్యార్థి ఎంపిక

గోదావరిఖని, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా స్థాయి కళోత్సవాల్లో భాగంగా నిర్వహించిన పోటీల్లో ఇన్స్ట్రుమెంటేషన్ విభాగంలో ఎన్టీపీసీ విశ్వ భారతి పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి శివ నాగరాజు అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. నవంబర్ మొదటి వారంలో హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పెద్దపల్లి జిల్లా తరుపున విద్యార్థి శివ నాగరాజు పాల్గొంటాడని జిల్లా కళోత్సవాల కార్యక్రమాల ఇన్‌ఛార్జి అధికారి ఎండి.షేక్, జగదీష్‌లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి శివనాగరాజును విశ్వ భారతి విద్యా సంస్థల అధినేత బందారపు యాదగిరి గౌడ్ అభినందించారు.

## అవినీతి ఆరోపణలపై ఎస్ఐని సస్పెండ్ చేస్తూ ఐజిపి ఉత్తర్వులు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.

రామగుండం పోలీస్ కమిషనరేట్ గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ అప్పస్ సోసియాను సస్పెండ్ చేస్తూ మల్టీ జోన్ 1 ఐజిపి ఎస్.చంద్రశేఖర్ రెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో కాగజ్ నగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్‌హెచ్ఓగా విధులు నిర్వహిస్తున్న సమయంలో ఓ కేసు విషయంలో అవినీతి వ్యవహారంపై ఉన్నతాధికారుల నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవడం జరిగిందని ఐజిపి పేర్కొన్నారు.

## ఐఎన్‌టియుసికి రాజీనామా

పెద్దపల్లి, ప్రభాతవార్త.

వ్యక్తిగత కారణాలతో ఐఎన్‌టియుసి పని చేయలేకపోతున్నానని, యూనియన్‌కు రాజీనామా చేసినట్లు మండలంలోని రాగినేడుకు చెందిన నాయకులు పెర్క రాజమల్లు తెలిపారు. శనివారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో జిల్లా అధ్యక్షుడు దాసుకు తన రాజీనామాను ప్రకటించానని, ఇన్నేళ్లుగా యూనియన్ తనకు అందించిన సహకారానికి, యూఇనయన్ అందించిన సేవలకు రాజమల్లు కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో చేనేతకు చేయూత



**చొప్పదండి ప్రభాతవార్త:**
కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో చేనేత కార్మికులకు చేయూతగా ఉండి వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, మార్కెట్ కమిటీ చైర్మెన్ కొత్తూరి మహేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణశాఖ అద్యక్షులు నిజానపురం చందు అన్నారు. ఈ మేరకు చేనేత సహాకార సంఘం పవర్‌లూమ్, కాంగ్రెస్ కార్యకర్తలు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రెవంత్ రెడ్డి జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం చేసి స్వీట్ల పంపిణి చేసి మాట్లాడారు. కాంగ్రెస్‌ప్రభుత్వం చేయూత క్రింద నేతన్నల సబ్సిడి పథకంలో భాగంగా తొలివిడుతలో 37.49 కోట్లు, నూలు రంగు రసాయానాలు కొనుగోలులో 40% రాయితి ఇచ్చి మొత్తం 45 కోట్లు ఇచ్చిన సందర్భంగా నిజానపురం చందు ఆద్వర్యంలో పాలాబిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేనేతసంఘం, పవర్‌లూమ్ సంఘం, పద్మశాలి సంఘం నాయకులు అనుమండ్ల నర్సయ్య, ఎన్నం మునిందర్, ఎలిగేటి తిరుపతి, వల్లాల క్రిష్ణహరి, సిరిపురం ప్రభాకర్, పెంటి భూమయ్య, రాజేశం, లచ్చన్న, కళ్యాణపు శ్రీనివాస్, మల్లమ్మ, సత్తమ్మ, మునిగాల రాజేందర్, మచ్చ రమేష్, గుర్రం రమేష్‌గౌడ్, కడారి శంకర్, మునిగాల సుధాకర్, తోడేటి డేవిడ్, చిలుముల స్వప్న, గుంటి స్వరూప, సునిత, పెద్ది రాజేందర్, అనుమండ్ల సత్యం, ఎండి జహంగీర్, పాలేరు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు విద్యార్థుల ఎంపిక



**చొప్పదండి ప్రభాతవార్త:**
రాష్ట్రస్థాయిలో నిర్వహించిన 68వ స్కూల్ గేమ్స్ 17 సంవత్సరాల విభాగంలో పలువురు పాల్గొని తైక్వాండో చాంపియన్ షిప్ పోటీలలో అత్యంత ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు పలువురు చొప్పదండి విద్యార్థులు ఎంపికయ్యారు. గద్వాల జిల్లా కేంద్రంలో ఈనెల 23 నుండి 25 వరకు ఈ పోటీలను నిర్వహించారు. బాలుర విభాగం 35 కేజీలలో గీతా విద్యాలయం ఉన్నత పాఠశాల విద్యార్థి బి. వెంకటేష్, గోల్డ్‌మెడల్ బాలికల 32 కేజిల విభాగంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎ. సౌమ్య 44 కెజిల విభాగంలో గీతా విద్యాలయం హైస్కూల్ విద్యార్థి టి. ఎంజెల్, 49 కెజిల విభాగంలో మోడల్ స్కూల్ విద్యార్థి ఎస్. స్పందన కాంస్య పథకాలను సాధించారు. నవంబర్ 8 నుండి 12 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని విదిశా జిల్లాలలో నిర్వహించే జాతీయ స్థాయి పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుండి వీరు పాల్గొంటారని జగిత్యాల జిల్లా స్కూల్‌గెమ్స్ సెక్రటరీ వెణుగోపాల్ తెలిపారు. కరీంనగర్‌లో నిర్వహించిన అభినందన సభలో జిల్లా స్కూల్ గెమ్స్ సెక్రటరీ వేణుగోపాల్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ చైర్మెన్ ఆనందరెడ్డి, అద్యక్షులు డా. దొంతుల మనోహార్, ప్రధాన కార్యదర్శి శ్రీగాద సంతోష్‌లు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోచ్‌లు రాజేందర్, కిరణ్‌కుమార్, వినోద్, లహరి, శ్రీజ, నాగమణి, అంజలి, కావ్య, రమ్య, సిరిచందన, తదితరులు పాల్గోని వారిని అభినందించారు.

# మూసీ ప్రక్షాళనకు ప్రజలు ప్రతిపక్ష కుట్రలు తప్పి కొట్టాలి

## సిఎం రేవంత్‌రెడ్డి చేపటిటన మూసీ పునర్జీవానికి మద్దతు ఇద్దాం : : ఎంపీ చామల, ఎమ్మెల్యే కుంభం

**బీబీనగర్, అక్టోబర్ 26 పభాతవార్త**
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేపట్టిన మూసీ పునర్జీవనానికి ప్రతి ఒక్కరు కంకణ బద్దులై మద్దతు ఇచ్చి ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిలు పిలుపునిచ్చారు. మూసీ పునర్జీవనంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆద్వర్యంలో శనివారం మూసీ పరివాహణ ప్రాంతమైన పిల్లాయిపల్లి, మక్తా అనంతారం మూసీ బ్రిడ్జీ వద్ద రైతులకు, కుల వృత్తులు, ప్రజలకు ఏర్పాటు చేసిన అవగాహన కార్య క్రమానికి ఎంపీ, నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశంలు హాజరయ్యారు. అంతకు ముందు పిల్లాయిపల్లి నుంచి దాదాపు మూడు కిలో మీటర్ల రైతులు, కులవృత్తులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. మూసీ నదిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కేసిఆర్ కాలేశ్వరం ప్రాజెక్టుకు డిపిఆర్ లేకుండా కట్టి ఆగం చేశాడన్నారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాడన్నారు. మూసీ నదిని పిపిసి ప్రైవేటు పబ్లిక్ ప్రాపర్టీ ద్వారా ప్రక్షాళన చేసి నదికి ఇరువైపులా షాపింగ్ మాల్స్ కట్టాలి అనే ఉద్దేశంతో సిఎం రేవంత్‌రెడ్డి ఉన్నారన్నారు. ప్రతిపక్షాలు మాత్రం ప్రజల కడుపు గొట్టే విధంగా కార్యక్రమాలను చేస్తూ సోషల్ మీడియాలో ప్రబుత్వంపై విష ప్రచారం చేసు ్తన్నాయన్నారు. హైద్రాబాద్–రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల ప్రజల యెక్క మురికి నీళ్ల కష్టాల్ని తీర్చాలని మూసీ నది మీద ఉన్న ప్రజలు, చేతి వృత్తుల వారు ఇతరులు మురికి కూపంలో ఉ ం టు న్నా రు . వారికి డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇచ్చి వారిని మురికి కూపం నుంచి ం ్ ర ్ ్ ణ కల్పిస్తామన్నారు. మూసీ పరివాహక రైతులను కడుపు కొట్టే ప్రయత్నం చే స్ ్తు న్న ప్రతిపక్షాలు, కేంద్ర మ ం త్రు లు కిషన్‌రెడ్డి, సంజయ్, ఎంపీ ఈటెల రాజేందర్‌లు ఇక్కడ రాజకీయం, ఢిల్లీలో గొప్పలు చెప్తున్నారన్నారు. ప్రధాని మోడీ గంగా నది ప్రక్షాళన చేస్తే గొప్ప.. మా ప్రభుత్వం మూసీ నది ప్రక్షళన చేస్తే తప్పా అన్నారు. మీ అయ్య కేసిఆర్ ఏ రైతులకు చెప్పి కాళేశ్వరం కట్టాడు కేసిఆర్.. దక్షణ కొరియా రాజదాని సియోల్ నగరంలో ఉన్న నదులు వాటి ప్రక్షళన చేసిన విధానం, వేస్ట్ చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి తదితర వనరుల పునర్వినియోగంపై అక్కడి రివర్ ఫ్రంట్ అదికారులతో చర ్చలు సమావేశ ం చేశారన్నారు. పర్యావరణంపై చెడు ప్రభావం పడకుండా వ్యర్థాలను పునర్వినియోగం లోకి తెచ్చే అద్భుత సాంకేతిక పరిజ్ఞానం సియోల్‌లో వినియోగిస్తున్నారన్నారు. సియోల్ నగరం నడిబొడ్డు నుంచి ప్రవహించే చెంగిచియాన్ నది హైద్రాబాద్ మధ్యలో ప్రవహించే మూసీ నదిలా ఒకప్పుడు మురికి మయంగా ఉండేది. ఆ నదికి పునర్జీవం పోశారు. నేడు మూసీ నదిని సైతం అదే తరహాలో ప్రక్షళన చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. నాడు మూసీ నదికి ఉన్న పరిస్థితి ఏమిటో మన తండ్రులకు తాతలకు తెలుసు. వెనుకటి రోజులోల ఈ మూసీ నది నీళ్లు తాగే వాటర. అల్లాంటి మూసీ నది నీళ్లను నేడు మూగ జీవాలు కూడా తాగే పరిస్థితి లేదన్నారు. మూసీ నది పరివాహణ ప్రాంతంలో పండినటువంటి పంటలను అమ్ముకునే పరిస్థితి లేదన్నారు. మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న గొర్రెలు, బర్రెలకు సంతాప ఉత్పత్తి సైతం తగ్గిపోయిందన్నారు. ఇలాంటి దుర్భరమైన పరిస్థితిలో ఉన్న మూసీ నదిని ప్రక్షళన చేసి నాటి పరిస్థితి తెచ్చుకుందామన్నారు. భావా తరాలకు రక్షణగా ఉందాం.. కాపాడుకుందాం.. నాటి మూసీ నది తరహాలో నేటి మూసీ నదిని ప్రక్షళన చేసే దిశగా ప్రభుత్వం సాగుతుందని, అందుకు మద్దతుగా ప్రతి ఒక్కరం నిల్చుని సిఎం రేవంత్‌రెడ్డికి అండగా ఉందామన్నారు.



చొప్పదండి వార్త

# పురపాలక సంఘంలో సాదారణ సమావేశం

**చొప్పదండి ప్రభాతవార్త:**




పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ అద్యక్షతన మున్సిపల్ కమీషనర్ఎ. నాగరాజు ఆద్వర్యంలో కౌన్సిల్ సాదారణ సమావేశాన్ని నిర్వహించారు. 15వ ఆర్థిక సంఘం నిదులతో చెపట్టే పలు అభివృద్ధి పనులకు కౌన్సిల్ సభ్యులకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి పలువురు వార్డు కౌన్సిలర్లు మున్సిపల్ మేనేజర్‌ప్రశాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**చౌటుప్పల్, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



జుప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన ్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి అన్నారు. మండలంలోని అంకిరెడ్డిగూడెం, పంతంగి, గుండ్లబావి గ్రామాల్లో సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన రైతులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను దళారులకు విక్రయించి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకుని మద్దతు ధర పొందాలన్నారు. రైతులు పండించిన ప్రతి వరి గింజను సైతం ప్రభుత్వం కొనుగోలు చేయనుందని, ఎలాంటి అపోహలకు పోవద్దన్నారు. ఈ కార్యక్రమాల్లో వ్యవసాయ శాఖ అధికారి ముత్యాల నాగరాజు, సింగిల్‌విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, సిఇఓ రమేష్, డైరెక్టర్లు సాయిలు, పద్మ, చీరిక సంజీవరెడ్డి, మల్లేశం, సత్యం, రమేష్, సాయి, బాలరాజు, ధర్మారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, శ్రీను, దేవేందర్, శ్యామ్, బీమిడి వెంకట్‌రెడ్డి, మల్లారెడ్డి, శాగ అంజిరెడ్డి, శాగ మల్లారెడ్డి, నర్సిరెడ్డి తదితరులున్నారు.

# యాదగిరిగుట్టలో ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** యాదగిరిగుట్ట కొండపైన శనివారం వికారాబాద్‌కు చెందిన నటరాజ నృత్య అకాడమీ వారిచే నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన అత్యంత ఆకట్టుకుంది. స్వామివారి చరిత్రను ఆధ్యాత్మిక వైభవాన్ని తెలియజేస్తూ నిర్వహించిన ఈ సాంస్కృతిక కార్యక్రమం భక్తులను అలరించింది. భక్తులు పెద్ద ఎత్తున ఈ నృత్య ప్రదర్శనను తిలకించి హర్షద్వానాలు తెలియజేశారు. వికారాబాద్‌కు చెందిన నటరాజ నృత్య అకాడమీకి చెందిన కళాకారులు ఈ నృత్య ప్రదర్శనను ఎంతో హృద్యంగా, ఆకర్షణీయంగా, కళాత్మకంగా ప్రదర్శించారు. నృత్య ప్రదర్శన అనంతరం వారిని దేవస్థానం అధికారులు అభినందించి ప్రశంస పత్రాన్ని, స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

# విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి

కొనరావుపేట, ప్రభాతవార్త.



విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఇంటర్మీడియట్ విద్యాధికారి వై.శ్రీనివాస్ అన్నారు. శనివారం కొనరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలోని తరగతి గదికి వెళ్లి అధ్యాపకుల బోధన పని తీరు, విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రిన్సిపల్ అధ్యాపకుల రోజూ వారి టీచింగ్ డైరీలు, అటెండెంట్స్ పరిశీలించి, అధ్యాపకుల సబ్జెక్ట్‌ల సంబంధించి సిలబస్ సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. సైన్స్ అధ్యాపకులు ప్రాక్టికల్స్, ఎంసెట్ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులతో సమావేశం నిర్వహించి ప్రతి విద్యార్థినీ, విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకొని క్రమం తప్పకుండా కళాశాలకు హాజరై ఉత్తమ పలితాలు సాధించాలని కోరారు. విద్యార్థులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆర్.కేదారేశ్వర్, అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ఆర్థిక సహాయం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం మల్యాల జిల్లా పరిషత్ పాఠశాలలో 2003-04లో పదవ తరగతి బ్యాచ్ విద్యార్థి పత్తిపాక తిరుపతి పాఠశాల అభివృద్ధి కోసం రూ.25వేల ఆర్థిక సహాయాన్ని శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయునికి అందజేశారు. పాఠశాల అభివృద్ధికి ఆర్థిక సహాయం అందజేసిన తిరుపతిని గ్రామస్తులు అభినందించారు.

## సమాజ సేవలో మున్నూరుకాపులు ముందుండాలి

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



మున్నూరుకాపులు సమాజ సేవలో ముందుండాలని దేశానికి అన్నం పెడుతున్నది రైతులేనని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని భాగ్యరాజ్ ఫంక్షన్‌హాల్‌లో 36వ పటేల్స్ నెట్‌వర్క్ పెన్ బిజినెస్ మీట్ జరిగింది.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మున్నూరుకాపులు అన్ని రంగాల్లో రాణించడానికి పటేల్స్ (పెన్) నెట్‌వర్క్ కృషి చేస్తున్నందుకు ఆ టీమ్ సభ్యులను అభినందించారు.ఈ సమావేశంలో జిల్లా నుంచే కాక వివిధ జిల్లాల నుంచి వచ్చిన మున్నూరుకాపు కులానికి చెందిన రాజకీయ,సామాజిక,వ్యవసాయ,వ్యాపార,ఉద్యోగ,ఉపాద్యాయులు,పెన్షనర్లు, సీనియర్ సిటిజెన్స్ ప్రతినిదులు 200 మందికి పైగా పాల్గొని వారి నైపుణ్యాలను,అనుభవాలను అందరితో పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో పెన్ కన్వీనర్ డాక్టర్ పిఎల్ఎన్ పటేల్,మున్నూరుకాపు సంఘం జిల్లా అద్యక్షుడు చెదలు సత్యనారాయణ,రాష్ట్ర సెక్రెటరీ జెనరల్ హరి అశోక్‌కుమార్,కృష్ణానందంరెడ్డి,అంజయ్య,వెంకట్‌నారాయణ,వెంకటేశ్వరరావు ,రవికుమార్,చుక్క గంగారెడ్డి,డా.రాజ్‌కుమార్,దావ సురేష్,తెలంగాణ జిల్లాలోని వివిధ మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ మండల సమావేశం

గొల్లపల్లి,ప్రభాతవార్త :

విశ్వహిందూ పరిషత్ గొల్లపల్లి మండల సమావేశం మండల కేంద్రంలో నిర్వహించారు.మండలంలోని పలు గ్రామాల భజరంగ్‌దళ్ కమిటీలను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల జిల్లా గోరక్ష ప్రముఖ్ ఆడేపు నరేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో పరిషత్ సమితిలు ఏర్పాటు చేయాలని రాబోయే గోపాష్టమి,ధర్మరక్షా నిధి పరిషత్ శిక్ష వర్గాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనేలా ప్రణాళికలు తయారు చేయాలని కోరారు.జిల్లా కార్యదర్శి బెజ్జంకి సుభాష్,బజరంగ్‌దళ్ మండల కన్వీనర్ ఎనగందుల రమేష్,బజరంగ్‌దళ్ మండల కో కన్వీనర్‌లు భీమ జలపతి,శాతల్ల సత్యనారాయణ,గ్రామ కన్వీనర్‌లు రాహుల్,విహెచ్‌పి మండల అధ్యక్షులు కుంభర్కర్ అరుణ్,ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకటేష్,తిరుపతి,అంకం సతీష్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి

- ప్రభుత్వ విప్‌కు వినతి పత్రం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రంలో మండల ముదిరాజ్ సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని చందుర్తి మండల ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు తుపాకుల రవి, ఎన్ఆర్ఐ మోతే బాబు ఆధ్వర్యంలో మండలంలోని 15 గ్రామాలకు చెందిన ముదిరాజ్‌లు శనివారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. మండల కేంద్రంలో ప్రతి నెల సంఘ సమావేశం జరుగుతున్న నేపథ్యంలో భవనానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ భవన నిర్మాణానికి నిధుల మంజూరుకు కృషి చేస్తానిన హామీ ఇచ్చినట్లు ముదిరాజ్ సంఘ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన ముదిరాజ్ కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు సనుగులలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం సనుగుల గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభిస్తున్నట్లు సింగల్ విండో ముఖ్య కార్యనిర్వహణాధికారి శ్రీవర్ధన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సనుగుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి నాయకులు, పెద్ద ఎత్తున రైతులు తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. అలాగే సాయంత్రం 4గంటలకు చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభిస్తున్నట్లు చందుర్తి సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ తెలిపారు.

## కాటమయ్య కిట్లతో గీత కార్మికులకు రక్షణ

గొల్లపల్లి,ప్రభాతవార్త :

కాటమయ్య కవచాలతో గీతన్నలకు రక్షణ అని గీత కార్మికుల సంక్షేమం,పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు.గొల్లపల్లి మండలంలోని చిలువకోడూర్ గ్రామానికి చెందిన గీత కార్మికులకు జగిత్యాల జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గీత కార్మికులకు వందకు పైగా కాటమయ్య రక్షణ కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ కల్లు గీత ప్రమాదకరమైన వృత్తి అని,తాటిచెట్లు ఎక్కి దిగేటప్పుడు ప్రమాదవశాత్తు జారిపడిన సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు.ఇలాంటి ప్రమాదాల్లో కొందరు గాయపడగా మరి కొందరు మృత్యువాత పడ్డారన్నారు.తాటిచెట్లపై నుంచి జారిపడకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం మానవీయ కోణంలో ఆలోచించి కాటమయ్య రక్షణ కవచాలను తయారు చేయించి అందిస్తున్నామన్నారు.గీత కార్మిక సంఘం సభ్యులు,మండల ప్రత్యేక అధికారి సాయిబాబా,తహాశీల్దార్ వరందన్,ఎంపిడివో రామిరెడ్డి,పంచాయతీ కార్యదర్శి రవీరాజ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్‌రెడ్డి,కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## పొగాకు వాడకం నివారణపై సాంస్కృతిక సారథుల కళా ప్రదర్శన

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం మర్తనపేట గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళా బృందం కళా ప్రదర్శన ఇచ్చారు. అనంతరం గ్రామస్తులకు డ్రగ్స్, తంబాకు, మత్తు పదార్థాలకు యువత బానిస కావద్దని, పొగాకు వాడకం వల్ల జీవితాలు పాడవుతాయని, అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీలను అర్హులైన ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, పాట, మాట ద్వారా చక్కని కళా ప్రదర్శన ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ కూడా గ్రామ పంచాయతీ సిబ్బందికి తడి పొడి చెత్తను వేరేవేరు చేసి గ్రామ పంచాయతీ సిబ్బందికి అందించాలని, అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై చక్కని పాటు పాడి ప్రజలను చైతన్య పరిచారు. అదేవిధంగా సీజనల్ వ్యాధుల పట్ల ప్రతీ ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. స్వచ్ఛదనం, పచ్చదనంపై గ్రామ ప్రజలకు పాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి వేములవాడ టీం లీడర్ పొత్తూరి రాజు, కళాకారులు గడ్డం దేవయ్య, పూడరు సంజీవ్, అంతర్పుల ఝాన్సీ, లావణ్య, కిన్నర శ్రీలత, అనుముల శిరీష, గ్రామ ప్రజలు తదితరులున్నారు.

## రూ.20లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ పట్టణంలోని 23, 28 వార్డులకు రాజన్న ఆలయ ముందు ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి బద్ది పోచమ్మ ఆలయం వరకు టియుఎఫ్ఐడిసి నిధులు రూ.20లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం పనుల ప్రారంభోత్సవం శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, కౌన్సెలర్ ప్రతాప హిమబిందు రామకృష్ణతో కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ దక్షణి కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి క్షేత్రానికి వేల సంఖ్యలో భక్తులు వస్తుండటంతో గుడి ముందర ఉన్న అంబేద్కర్ విగ్రహం నుంచి బద్ది పోచమ్మ ఆలయానికి వెళ్లే రహదారి ఎప్పుడూ ప్రయాణికులతో రద్దీగా ఉండి గుంతలు ఏర్పడటంతో భక్తులకు, యాత్రికులకు, ఇక్కడున్న ప్రజలకు ఇబ్బంది అవుతుందని, ఈ రోడ్డు నిర్మాణానికి 20లక్షల రూపాయలు వెచ్చించి పనులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బింగి మహేష్, ఎఇ నరసింహ స్వామి, కౌన్సెలర్లు, నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఏసిపి

జమ్మికుంట, ప్రభాత వార్త:



హుజురాబాద్ డివిజన్ ఏసిపి శ్రీనివాస్ జీ శనివారం ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ ను సందర్శించి తనిఖీ చేశారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీస్ స్టేషన్ లోని రికార్డులను పరిశీలించారు. కేసు లను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని, 100 డయల్ కు త్వరితగతిన స్పందించాలని, ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలని, దొంగతనాలు జరగకుండా చూడాలని సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట రూరల్ సిఐ కిషోర్, ఎస్ఐ రాజ్ కుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు సహకరించండి

పాలకుర్తి, ప్రభాత వార్త:



సిఎస్ఆర్ ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులకు సహకరించాలని పలువురు నాయకులు శనివారం కేశోరాం సిమెంట్ కర్మాగారం ప్లాంట్ హెడ్ మండల శ్రీనివాస్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. కేశోరాం సిమెంట్ కర్మాగారం గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈసాల తక్కలపల్లికి చెందిన పలువురు నాయకులు కంపెనీ ప్లాంట్ హెడ్ ను కలిసి గతంలో సిఎస్ఆర్ ద్వారా దత్తత గ్రామాల అభివృద్ధికి యాజమాన్యం సహకరించిన దాఖలాలు ఉన్నాయని, అలాగే ఈ పద్ధతిని కొనసాగించాలని వారు ఆయనకు అందజేసిన విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన తుంగ నర్సయ్య, బొంపల్లి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## బీర్‌పూర్ మండల ఎంపివో రామకృష్ణ రాజు సస్పెండ్

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలానికి సంబంధించిన ఎంపివో రామకృష్ణ రాజున్న సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. వివరాల్లోకి వెళితే మండలంలోని ఈ పంచాయతీ నిధులు దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు రాగా ఉన్నతాధికారులు జారీచేసిన మేము బదులు ఇవ్వకుండా ఆదేశాలు పాటించకుండా నిర్లక్ష్యం వహించారని విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆఫీస్‌కు సంబంధించిన ఖర్చులకు సంబంధించి ఇతర బిల్లులు సమర్పించలేదని బ్యాంక్ ఖాతాలలో ఎంపివో ఎంపిడివో జాయింట్ ఖాతాలో ఇంత వరకు జరగలేదని ట్రాన్సాక్షన్ సంబంధించిన ఆధారాలు బిల్లులు సమర్పించలేదని వాటిపై వివరణకు సరైన విధంగా స్పందించనందుకు సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల 11 కెవి జంబిగద్దె ఫీడర్ లైన్‌లో అభివృద్ధి పనుల,లైన్ వర్క్స్ దృష్ట్యా జగిత్యాల పట్టణంలో గల జగిత్యాల టౌన్-2 సెక్షన్ పరిధిలో జమ్మిగద్దె ప్రాంతం,అశోక్‌నగర్,మోతె రోడ్డు,నాగేంద్రనగర్,చిలుకవాడ, గాయత్రి బ్యాంక్ ఏరియా,మోచిబజార్,బుక్కవాడ,ప్రాంతాలలో ఉదయం 9 నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని విద్యుత్ శాఖ అధికారి రాజిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా సాంస్కృతిక కార్యదర్శిగా తిరుమల్

మంథని - ప్రభాతవార్త




తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం పెద్దపల్లి జిల్లా సాంస్కృతిక కార్యదర్శిగా రావుల తిరుమల్ ఎన్నికైనారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏకగ్రీవంగా జరిగిన ఎన్నికల్లో మంథని బాలికల జూనియర్ కళాశాలలో అధ్యాపకునిగా పనిచేస్తున్న రావుల తిరుమల్ జిల్లా కార్యవర్గంలో చోటు దక్కించుకున్నాడు.. వీరికి టిజివో రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు, నియామక పత్రాలను అందించారు. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు తూము రవిందర్‌కు తిరుమల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా సాంస్కృతిక కార్యదర్శిగా ఎంపికైన తిరుమల్‌ను పలువురు అభినందించారు.

## భూగర్భ జలాల నిర్వహణపై గురుకుల విద్యార్థులకు అవగాహన

మల్యాల, ప్రభాత వార్త:

భూగర్భ జలాల నిర్వహణ, అభివృద్ధి పై శనివారం మండలంలోని తాటిపల్లి గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా భూగర్భ జిల్లా శాఖ అధికారి గంగ నరసింహ హాజరై మాట్లాడుతూ... పారిశ్రామిక అవసరాల కోసం వాడే నీటి కొరకు ఖచ్చితంగా సెస్ చెల్లించాల్సింది ఉంటుందని, భూగర్భ జలాల అభివృద్ధి కోసం ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, ఫామ్ పాంట్స్, రాకుల్ డ్యామ్, కాంటూర్ కందకాలు ఏర్పాటు చేయడం వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సహాయ స్వచ్ఛంధ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ రాజా కోమల్ రెడ్డి, కైలాస్ సత్యార్థి చైల్డ్ ఫౌండేషన్ జిల్లా కో ఆర్డినేటర్ భూమేష్, తాటిపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మానస, భూగర్భ జిల్లా శాఖ అధికారులు రాజ్ కుమార్, రవీందర్, కుమార్, సిబ్బంది, లతా, ప్రసాద్, లహరి పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

భీమారం,ప్రభాతవార్త :



భీమారం మండలం పసునూరు గ్రామంలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మంజూరు చేయించిన చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేయడం జరిగింది.రాగుట్ల లచ్చయ్య 21500,వేముల నర్సయ్య 17500 లబ్దిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లచ్చానాయక్,విలేజ్ అధ్యక్షుడు లింగమూర్తి,మాజీ ఉపసర్పంచ్ సింగారపు సాయిలు,బాసరపు రాజ్యం,డాక్టర్ అజయ్,రాజం,విజయ్,శశి,హనుమంతు,గంగారాం,నారాయణ,ముత్తయ్య,రవి,దరియానాయక్,సూర్యానాయక్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## భారత నేవీ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వడ్డెర కాలనీవాసి

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ గ్రామం వడ్డెర కాలనీ గ్రామానికి చెందిన సుర రాజయ్య లక్ష్మీ దంపతుల కుమారుడు సూర కరుణాకర్ భారత నేవీలో ఇటీవల నిర్వహించిన పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరచి భారత నేవీలో ఉద్యోగం సాధించగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలువగా కరుణాకర్‌ను అభినందించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్

# మంథని వార్త

## జెఎన్‌టీయూహెచ్ లో జిమ్ ఏర్పాటు

రామగిరి-ప్రభాతవార్త



జెఎన్‌టీయూహెచ్ మంథని యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలోని బాలికల హాస్టల్ లో 5 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన జిమ్ ను రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వెంకటేశ్వర్ రావు శనివారం సాయంత్రం ప్రారంభించారు.జిమ్ ను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోని బాలికలు ఫిట్‌గా ఉండాలని రిజిస్ట్రార్ సూచించారు.బాలుర హాస్టల్ లోను జిమ్ ను ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చెరుకు శ్రీధర్ రెడ్డి,డిఇఇ సతీష్,ఆఫీస్ సూపరింటెండెంట్ రవికుమార్, రమణ,సుమన్, ఉద్యోగులు,విద్యార్థినులు పాల్గొన్నారు.

## మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకోవాలి

### -రిజిస్ట్రార్ కె.వెంకటేశ్వర్ రావు

రామగిరి-ప్రభాతవార్త



ఇంజనీరింగ్ విద్యార్థులు మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకొని అతని వలె పేరు ప్రఖ్యాతలు సాధించాలని జెఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ కె.వెంకటేశ్వర్ రావు పిలుపునిచ్చారు.మంథని జెఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ కళాశాలలో ప్రిన్సిపల్ చెరుకు శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం జరిగిన ఫ్రెషర్స్‌డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెంకటేశ్వర్ రావు,విశిష్ట అతిథిగా సింగరేణి సంస్థ ఆర్జీ-3 ఏరియా జీఎం ఎన్.సుధాకర్ రావు హాజరై ప్రసంగించారు.రిజిస్ట్రార్ మాట్లాడుతూ మంథని కళాశాల ప్రాంగణం చాలా ప్రశాంతంగా ఉందని,మౌలిక వసతులు సైతం చక్కగా ఉన్నాయని వీటిని సద్వినియోగం చేసుకోని ఉత్తమ ఇంజనీర్లుగా తయారు కావాలన్నారు.విదేశాల్లో పోలిస్తే భారతదేశంలో చక్కటి సాంప్రదాయ విద్యావకాశాలు ఉన్నాయన్నారు. ఎలాంటి భయం లేకుండా చక్కగా చదువుకునే వాతావరణం ఉందన్నారు.అధ్యాపకులు చెప్పే బోధనలను చక్కగా స్వీకరించి కళాశాలతో పాటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాక్షించారు.జీఎం సుధాకర్ మాట్లాడుతూ విషయ పరిజ్ఞానంపై దృష్టి సారించాలన్నారు.ముఖ్యంగా ప్రాక్టికల్ విషయ పరిజ్ఞానం పెంపొందించుకోవాలన్నారు.మంథని కళాశాలకు సింగరేణి సహకారం భవిష్యత్తులోను ఉంటుందన్నారు.అతిథులను కళాశాల యాజమాన్యం సత్కరించింది. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి.

## షార్ట్ సర్క్యూట్ తో వరి పంట దగ్ధం

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలం లోని కిష్టంపేట గ్రామంలో శనివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో వరి పంట దగ్ధమైనట్లు గ్రామస్తులు తెలిపారు.గ్రామానికి చెందిన మాదాసి మహేందర్, నరేష్‌లకు చెందిన వరి పంట ఎకరం చొప్పున ప్రమాదంలో కాలి బూడిద అయింది. ఈ ప్రమాదంలో ఒక్కో రైతుకు లక్ష రూపాయల వరకు పంట నష్టం వాటిల్లినట్లు బాధిత రైతులు వాపోయారు.ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధిత రైతులు వేడుకున్నారు.

# శాస్త్రసాంకేతిక రంగానికి గణితం ఒక గొప్పవరం

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 26 (ప్రభాతవార్త) :

శాస్త్ర సాంకేతిక రంగానికి గణితం ఒక గొప్పవరం కేయూ గణిత విభాగంలో శనివారం విభాగ అధిపతి డా.భారవిశర్మ ఆధ్వర్యంలో ఒకరోజు సెమినార్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో గణితానికి సంబంధించిన లినియర్ ఆల్జీబ్రా, పాక్షిక అవకలన సమీకరణలు, అను అంశాలపై ప్రత్యేక చర్చ జరిగింది. రిజిస్ట్రార్ ఆచార్య మల్లారెడ్డి హాజరై గణితం, సైన్స్‌కు సాంకేతిక రంగానికి దోహదపడుతుందని అన్నారు. ఎన్ఐటీ వరంగల్ రిటైర్డు ఆచార్యులు ప్రొ వైఎస్.రెడ్డి, ప్రొ.ఎస్ఎస్‌వి ఎన్‌శర్మ ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, శాస్త్ర సాంకేతికరంగానికి లీనియర్ ఆల్జీబ్రా, పాక్షిక అవకలన సమీకరణాలు ఎలా ఉపయోగపడుతాయో వివరంగా ఉపన్యసించారు. యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సురేష్‌లాల్, డీన్ ఆఫ్ సైన్స్ ఆచారయ హనుమంతు పాల్గొని సమాజానికి గణితం యొక్క ఆవశ్యకత తెలియచేశారు. కార్యక్రమంలో డా.ఎల్పీ రాజ్‌కుమార్, డా.తిరుమలదేవి, డా.సోమయ్య, డా.సౌజన్య, నాగయ్య, రవికుమార్, శ్రీలక్ష్మి, మంజుల, వివిధ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



# డా.సావుల సురేష్‌సంస్మరణ సభ

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 26 (ప్రభాతవార్త) :

కేయూ కామర్స్ విభాగం కాంట్రాక్టు అధ్యాపకుడు డా.సావుల సురేష్ సంస్మరణ సభను యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ డా.సురేష్‌కుటుంబాన్ని ఆదుకుంటామని ఆర్థికసాయం అందిస్తామని తెలిపారు. రాష్ట్రంలోని 12యూనివర్శిటీల కాంట్రాక్టు అధ్యాపకుల సహకారంతో ఒకలక్ష 25వేల రూపాయల చెక్కును యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకుల రాష్ట్ర బాధ్యులతో కలిసి సురేష్ కుటుంబానికి అందించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.జ్యోతి మాట్లాడుతూ డా.సురేష్ కుటుంబాన్ని ఆదుకోవడం కోసం వైస్‌ఛాన్సలర్‌తో మాట్లాడుతామన్నారు. పాలకమండలి సభ్యులు డా.చిర్రా రాజు, కేయూ హాస్టల్ డైరెక్టర్ ఆచార్య రాజ్‌కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్శిటీ, కేయూ కాంట్రాక్టు, పార్ట్‌టైం అధ్యాపకులు ఆర్ట్స్ కళాశాల బీకాం విద్యార్థిని విద్యార్థులు కుటుంబ సభ్యులు భార్య ఉమారాణి కుమార్తెలు వైష్ణవి, సింధూజ పాల్గొన్నారు.



# వ్యవసాయ కూలీలకు వివక్షత లేకుండా చూడాలి

## - ప్రాజెక్టు కోఆర్డినేటర్ అనుముల శ్రీనివాస్

పర్వతగిరి, అక్టోబర్ 26, (ప్రభాతవార్త)

వ్యవసాయ కూలీలకు వివక్షత లేకుండా సమానత్వంగా పనిచేయాలని ప్రాజెక్టు కోఆర్డినేటర్ అనుముల శ్రీనివాస్ అన్నారు. శనివారం పర్వతగిరి క్షేత్ర కార్యాలయంలో పియు మేనేజర్ చింతం హిమవర్షిని ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రాజెక్టు కోఆర్డినేటర్ అనుముల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ హెచ్ఎం ప్రాజెక్టులో భాగంగా రైతుల ప్రాజెక్టు అమలు చేస్తున్నటువంటి బీసీఐ హెచ్ఎం రైతులతో కాకుండా వ్యవసాయ అనుబంధ రంగాలైనటువంటి వ్యవసాయ కూలీలు పని ప్రదేశంలో మర్యాద పదమైనటువంటి విషయాలు కలిగి ఉండాలని ఎలాంటి వివక్షత లేకుండా చూడాలని సమానమైన పనికి సమాన వేతనం అందించాలని ఉద్దేశంతో ప్రాజెక్టు కార్యక్రమాలలో భాగంగా అమలు చేస్తున్నటువంటి కార్యక్రమాలను సజ్జువుగా సాగడం కొరకై వివిధ గ్రామాలలో జెండర్ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ కమిటీ యొక్క ఉద్దేశం వ్యవసాయ కూలీలకు ఏమైనా అసంఘటిత జరిగితే కమిటీ పర్యవేక్షణలో సమస్యను పరిష్కరించుకునే విధంగా ఈ జెండర్ కమిటీలో గ్రామాలలో 3:4 ప్రకారం కమిటీని ఎంపిక చేశారు. పియు స్థాయిలో నూతనంగా జెండర్ కమిటీని ఏర్పాటు చేసి జెండర్ కమిటీ అధ్యక్షులుగా ఎం.బానమ్మ, ఉపాధ్యక్షులుగా వీ.ప్రవంతి, కార్యదర్శులు పి.శంకర్, ముఖ్య సలహాదారులుగా భారతి, డిప్యూటీ తహసీల్దార్ పర్వతగిరి ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ప్రాజెక్టు కార్యక్రమంలో భాగంగా బాల కార్మికులను నిర్మూలించడం కొరకై ప్రతి ఒక్కరు పాటుపడాలి. స్థానిక ఎస్ఐ ప్రవీణ్ మండలంలోని ప్రజ్వల్ ద్వారా అమలు చేస్తున్నటువంటి కార్యక్రమాల్లో భాగంగా గ్రామాలలో బాల కార్మికుల నిర్మూలించడం కోసం ప్రజ్వల్ క్షేత్ర సిబ్బంది అనునిత్యం పనిచేయడం జరుగుతుందని మరింత అవగాహన తీసుకువచ్చి బాలకార్మిక రహిత మండలముగా తీర్చిదిద్దాలని ఎస్ఐ ప్రవీణ్ సూచనలు అందించడం జరిగింది. అనంతరం బాల కార్మిక నిర్మూలిద్దాం పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వల్ రైతు సంఘం అధ్యక్షులు ఎర్రబెల్లి ప్రకాష్‌రావు, పాలకవర్గ సభ్యులు రాధిక, ప్రాజెక్టు ఎంఐఎస్ కోఆర్డినేటర్ అక్కల రమేష్, ప్రాజెక్టు సిబ్బంది, డిప్యూటీ తహసీల్దార్ వివిధ గ్రామాల నుంచి వచ్చినటువంటి పాకలవర్గ సభ్యులు, ప్రజ్వల్ క్షేత్ర సిబ్బంది, స్వైలాబ్, సుజాత, వెంకన్న, వేణు, భద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.



# పద్మశ్రీ అవార్డు గ్రహీత గుస్సాడి మృతి బాదాకరం

## - వరంగల్ ఎంపి డా.కడియం

ప్రభాతవార్త- సుబేదారి:

ప్రముఖ గుస్సాడి నృత్య కళాకారుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత కనకరాజు మరణం బాదాకరమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా.కడియం కావ్య అన్నారు. గుస్సాడి నృత్యానికి జీవం పోసి ప్రపంచానికి పరిచయం చేసి గుస్సాడి రాజుగా పేరు గాంచిన కనకరాజు మృతి తీరని లోటు అన్నారు. గోండు కుటుంబంలో పుట్టి, గుస్సాడీ నృత్యాన్ని ఉనికి కొనసాగించడానికి ఎంతో కృషి చేసిన కనకరాజు, ఈ ప్రత్యేక గిరిజన నృత్యాన్ని వేలాది మందికి నేర్పించాలన్నారు. ఆయన తన కళను జాతీయ, అంతర్జాతీయ వేదికలపై ప్రదర్శించడం ద్వారా గుస్సాడి నృత్యానికి ఎంతో ప్రాచూర్యం తీసుకువచ్చారని కొనియాడారు. కనకరాజు ఆత్మకు శాంతి చేకూరాలని ఈ సందర్భంగా భగవంతుడిని ప్రార్థించారు.

# డిపో మెకానిక్ కుటుంబానికి ఆర్థిక సహాయం

పర్వతగిరి, అక్టోబర్ 26, (ప్రభాతవార్త)

వరంగల్ జిల్లా పర్వతగిరి పట్టణ కేంద్రంలో ఈ నెల 12న వడ్లకొండకు చెందిన తొర్రూరు డిపో మెకానిక్ మల్యాల రవి రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా అతని కుటుంబానికి తొర్రూరు డిపో మేనేజర్ పద్మావతి ఆదేశానుసారం డిపో ఉద్యోగులు శనివారం ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఎఫ్ విజయ్‌కుమార్, ఎల్‌హెచ్ గోపాల్‌రెడ్డి, ధనుంజయ, రత్నాకర్, బిఆర్ కుమార్, వెంకన్న, వీ.వెంకన్న, సిస్టం సూపర్‌వైజర్ రవీందర్, గోపి తదితరులు పాల్గొన్నారు.



# గూడూరు బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షునిగా పెసరి శివ

గూడూరు,అక్టోబర్26,(ప్రభాతవార్త):

గూడూరు బ్లాక్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షునిగా గూడూరుకు చెందిన పెసరి శివ నియామకం అయ్యారు. ఈ మేరకు గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తిస్వామి శనివారం నియా మక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎల్కతుర్తి మండల మాల మహానాడు కమిటీ ఎన్నిక

## -జాతీయ మాల మహానాడు సభకు హాజరవ్వాలి

## -నిమ్మల మనోహర్

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

మండల కేంద్రంలో శనివారం వివిధ గ్రామాల నుండి వచ్చిన మాల నాయకులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా నాయకులు నిమ్మల మనోహర్ మాట్లాడుతూ.. ఈనెల 28న ఎల్కతుర్తి మండల కేంద్రానికి హన్మకొండ జిల్లా అధ్యక్షులు దవా రవి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జోడుముంతల వెంకటస్వామి ఆధ్వర్యంలో ఎల్కతుర్తి మండల కమిటీని వెయ్యడం జరుగుతుందని, కావున మాల నాయకులు అత్యధికంగా పాల్గొనాలని ఈ సందర్భంగా ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం రాష్ట్ర ఉమ్మడి జిల్లా నాయకులు హాజరైతరాని వారు అన్నారు.

# విద్యార్థులు మత్తు పానియలకు దూరంగా ఉండాలి

## -పోలీస్ కల్చరల్ ప్రోగ్రాంలో కళాకారులు

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామంలో శనివారం పోలీస్ కళాకారులచే ప్రజలకు విద్యార్థులు మత్తుపానీయాల పట్ల, సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఆటా పాటల ద్వారా ప్రజలకు తెలియజేశారు. పోలీస్ కలకారులు ప్రజలకు కళ్ళకు అద్దం పట్టినట్లు వారి కళ నైపుణ్యముతో చూపెట్టడం, ప్రదర్శన చెయ్యడం వారు మంచి కళ ప్రదర్శన చేశారని ప్రజలు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ కళాకారులు, స్థానిక పోలీసు అధికారులు, సీఐ, ఎస్ఐ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేటికీ దళితుల పట్ల వివక్షత

## -కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్

ఐనవోలు,అక్టోబర్26,(ప్రభాతవార్త)

ఆధునిక యుగంలో నేటికీ దళితులపై వివక్షతతో పాటు మహిళలపై అత్యాచారాలు,దాడులు కులం పేరుతో దూషిస్తున్నారని అట్టి వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు వెంటనే నమోదు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ డిమాండ్ చేశారు.శనివారం మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్లో కెవిపిఎస్ మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శి గబ్బెట రామ్‌కుమార్,సింగారం దాసు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంపత్ హాజరై మాట్లాడారు.దళితులపై ఏదో చోట వివక్షత చూపుతూ అవమానిస్తున్నారని మండిపడ్డారు.దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై అత్యాచారాలు,దాడులు కులం పేరుతో దూషించడం,ప్రేమ వివాహాలు వల్ల హత్యలు చేయడం వంటివి ఎక్కువగా పెరిగిపోతున్నాయన్నారు.బాధితులు చట్టపరంగా వెళ్లిన నిందితులు రాజకీయ పలుకుబడి ఆర్థికబలంతో ఏదో రకంగా తప్పించుకోవడంతో దళితులు మానసిక క్షోబను అనుభవిస్తున్నారని వారికి న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.నిర్భయ,దిశ చట్టాలు తీసుకొచ్చిన ఇప్పటికీ సుమారు రెండు లక్షలపైగా ఎఫ్ఐఆర్ నమోదైన కేసులు పరిష్కారం కాక అలానే ఉన్నాయన్నారు.చట్టాలను పకడ్బందీగా అమలు పర్చి బాధితులకు న్యాయం చేయడంలో అధికార యంత్రాంగం విఫలమౌతుందన్నారు.అర్హులైన దళితులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు.ఇందిరమ్మ కమిటీల్లో మెజార్టీ దళితులను నియమించాలని అప్పుడే దళితులకు న్యాయం జరుగుతుందని తన అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు.75 సంవత్సరాల స్వాతంత్ర చరిత్రలో మనిషిని సాటి మనిషిగా చూడలేని పరిస్థితిల్లో దళితులు ఉన్నారన్నారు.ఆర్థికంగా విద్య,వైద్యకి దూరమై అనేక రకాల ఆర్థిక ఇబ్బందులతో ఉపాధి అవకాశాలు లేక దున్నుకోవడానికి భూమి లేక రోజువారి కూలీలుగా దుర్భర జీవితాలను కొనసాగిస్తున్నారన్నారు.పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అధికారంలోకి వచ్చిన తర్వాత దళితుల కాలనీలు,వారి అభివృద్ధిని మర్చిపోతున్నారని ఆయన విమర్శించారు.దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 14 భాషల్లో మాట్లాడారు

**విద్యార్థులు ఇంగ్లీష్, హిందీ ఇతర భాషలు కూడా నేర్చుకోవాలి**

**మోడల్ స్కూల్ విద్యార్థులకు షూస్ అందజేసిన మంత్రి పొన్నం ప్రభాకర్**



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్‌లో గల మోడల్ స్కూల్ లోని 615 మంది విద్యార్థులకు బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం రోజున జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ పమేలా సత్పతి చొరవతో సీఎస్ఆర్ ఫండ్స్ కింద మంజూరు కాబడిన షూస్ జతలను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సకల వసతులు ప్రభుత్వం కల్పిస్తుందని, ఉన్నత లక్ష్యం కోసం ఇష్టపడి చదవాలని, తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషలతో బాటుగా ఇతర భాషలను కూడా రాయడం, చదవటం నేర్చుకోవాలని, మన మాజీ ప్రధాన మంత్రి పీవీ నరసింహారావు 14 భాషల్లో మాట్లాడేవారని, ఒక మనిషి ఒకటి కన్నా ఎక్కువ భాషలు నేర్చుకోవడం వలన ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కింద అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించామని, శానిటేషన్, విద్యుత్, త్రాగునీరు వంటి ప్రత్యేక సదుపాయాలు కూడా కల్పించామన్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలను అదిరోహించాలంటే నిరంతరం శ్రమపడాలని, మీకు ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని మంత్రి కోరారు. అనంతరం పాఠశాల ఆవరణంలో కలెక్టర్‌తో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్‌రావు, తహశీల్దార్ ఎం రమేష్, ఎంపిడీఓ ఎండీ ఖాజామోయినుద్దీన్, విద్యాధికారి వి పావని, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి, మంత్రులపై అసత్య ఆరోపణలు చేస్తే కబార్దార్

**ప్రెస్‌మీట్ పెడితే పెద్ద లీడర్ కావు.. ఓడితల ప్రణవ్**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో లీడర్ కావాలంటే.. ముఖ్యమంత్రి, మంత్రులపై గొంతు చించుకుని, అన్‌ఫార్లమెంటరీ లాంగ్వేజ్ మాట్లాడినంత మాత్రాన లీడర్‌వు కావు.. నువ్వు గల్లీ లీడర్‌వు.. ఇంకోసారి ముఖ్యమంత్రి, మంత్రులపై నోరు పారేసుకుంటే కబర్దార్, నిన్ను బయట తిరగనివ్వమంటూ హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ ఒడితల ప్రణవ్ బాబు హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి వ్యవహారతీరుపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసారు. శనివారం హుజురాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రణవ్ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, మంత్రులపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని, పార్టీ మారిన ఎమ్మెల్యేలు పట్ల మాట్లాడే ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి నిజంగా దమ్ముంటే హుజురాబాద్ నియోజకవర్గంలో రాజీనామా చేసి, మళ్లి గెలిచి నీ సత్తా చాటాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ కౌశిక్‌రెడ్డిపై ధ్వజమెత్తారు. గతంలో తాను చెప్పినట్టుగా కౌశిక్‌రెడ్డి ఒక బ్లాక్‌మెయిల్ స్టార్ అని, సూసైడ్ పేరు చెప్పి హుజురాబాద్‌లో గెలిచాడని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో ఎమ్మెల్సీగా, ప్రభుత్వ విప్‌గా రెండు సంవత్సరాలు ఉండి ఇక్కడ ప్రజలకు అభివృద్ధి కూడా చేయలేదని, ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో తాను హుజురాబాద్ ప్రజలకు ఏం చేసాడో చెప్పాలని అన్నారు. గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక స్కాంలు చేస్తే, 10నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక స్కీములు ప్రవేశపెట్టిందన్నారు. పదేపదే ప్రెస్‌మీట్ పెడితే పెద్ద లీడర్ అవుతానని అనుకోవడం కౌశిక్‌రెడ్డి భ్రమ అని, కేసిఆర్, కెటిఆర్ మెప్పు పొందడానికి ఇలా మాట్లాడుతున్నాడని ప్రణవ్ బాబు ఎద్దేవ చేసారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 10నెలలోపే తాము 10 కోట్ల నిధులను అభివృద్ధి చేసి చూపెట్టమని, హుజురాబాద్, జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రులకు 30లక్షలు కేటాయించామని, ఏళ్లుగా ఎదురుచూస్తున్నటువంటి హుజురాబాద్ గ్రౌండ్ వాకర్స్, దమ్మక్కపేట గ్రామస్తులు నీటి సమస్యను పరిష్కారం చేస్తున్నామని, త్వరలోనే వాటన్నింటికి సంబంధించిన ప్రొసిడింగ్స్ ఇస్తామని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగ యువతి, యువకులకు ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం 30వేల ఉద్యోగ నియమక పత్రాలు అందజేసిందన్నారు. ఇంక రాష్ట్రంలో యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్స్ ఏర్పాటు చేసి, యువత భవిష్యత్తు కోసం రానున్న కాలంలో లక్షలాది ఉద్యోగాలు వాళ్లకు అందించేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పది సంవత్సరాల బిఆర్ఎస్ హయంలో నిరుద్యోగులకు, ఉద్యోగాలు ఇవ్వకుండా వాళ్ల ఊసురుపోసుకుని, వారు ఆత్మహత్యలకు పాల్పడేలా బిఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరించిందని ప్రణవ్ తీవ్రంగా దుయ్యబట్టారు. నిరుద్యోగులకు ఉపాధి చూపించి, ఉద్యోగ అవకాశాలు కల్పించే ఏకైక ప్రభుత్వ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు, నిరుద్యోగ యువతకు, రైతులకు ప్రభుత్వానికి తాను వారధిగా ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రణవ్ అన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేసామని, పదేళ్ల అధికారంలోఉండి రైతులకు రుణమాఫీ చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఎనిమిది నెలల్లోనే రుణమాఫీ చేసిందని, సాంకేతిక కారణాల వలన ఆగిన వారికి త్వరలోనే రుణమాఫీ చేస్తామని ఆయన తెలిపారు. అభివృద్ధిలో ముందున్న ప్రభుత్వాన్ని చూసి, ఓర్వలేని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తాను ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు ప్రజలకు నీవు చేసింది శూన్యం అని, దళితులకు అన్యాయం చేసింది నీవు కాదా..? మార్కెట్ కమిటీల చైర్మన్ నియమించడంలో వివక్ష చూపెట్టింది ఎవరు..? అరోపణలు తప్ప అభివృద్ధి చేసింది ఎమిలేదని ప్రణవ్ కౌశిక్‌రెడ్డిపై తీవ్రంగా దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి, మంత్రులపై చేసిన ఆరోపణలపై క్షమాపణలు చెప్పాలని, కౌశిక్‌రెడ్డి చేసిన వ్యాఖ్యాలను ప్రణవ్ తీవ్రంగా ఖండించారు. హుజురాబాద్ ప్రజల ఓట్లతో గెలుపొందిన కౌశిక్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించి, పెద్ద లీడర్‌గా అనిపించుకోవడానికి రాజధానిలో మైకులు పట్టి అరిచిన మాత్రాన నువ్వు గల్లీ లీడర్‌వు కూడా కాదని ఇప్పటికైన మాట్లాడే విధానం మార్చుకోకపోతే జరగబోయే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ప్రణవ్ హెచ్చరించారు.

# యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దు

**- విద్యార్థులు క్లాస్ బుక్స్‌తోపాటు మహనీయుల చరిత్రను చదవాలి**

**- జిల్లా జడ్జి డాక్టర్ హేమంత్ కుమార్**



**పెద్దపల్లి క్రైం, ప్రభాతవార్త:** యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దని జిల్లా జడ్జి డాక్టర్ హేమంత్ కుమార్ అన్నారు. పెద్దపల్లి ట్రినిజి జూనియర్ కళాశాలలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సును శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ డి.హేమంత్ కుమార్ పాల్గొనగా, సీనియర్ సివిల్ జడ్జి బి.శ్రీనివాసులు, జూనియర్ సివిల్ జడ్జి ఎన్.మంజూల, జిపి డివిఎస్ మూర్తి, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ సభ్యులు నుచ్చు శ్రీనివాస్, పంగ శంకర్, కోరండ్ల సంకీర్తన, లోక్ అదాలత్ మెంబర్ ఠాకూర్ హనుమాన్ సింగ్, న్యాయ వాదాఉలు తాని నరేష్, శరత్, రాకేష్, ప్రిన్సిపల్ ఓదెలు యాదవ్ ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి డాక్టర్ హేమంత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఎవరూ మత్తు పదార్థాలకు అలవాటు పడి బానిసలు కావద్దని, ఎవరైనా అలాంటి పరిస్థితిలో సమాచారమిస్తే చర్యలుంటాయని తెలిపారు. సెల్‌ఫోన్స్‌లో వచ్చే అనుమానాస్పద లింకులను ఎవరూ కూడా ఓపెన్ చేయవద్దని, తెలియని వ్యక్తులకు ఓటిపిలు చెప్పవద్దని, సైబర్ క్రైమ్ ద్వారా ఎవరైనా డబ్బులు పోగొట్టుకున్నట్లయితే 1930 నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. విద్యార్థులకు క్లాస్ బుక్స్‌తోపాటు మహనీయుల చరిత్ర చదవాలని సూచించారు. చక్కగా చదువుకొని ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని సూచించారు.



# ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేసి వారిపాలిట దేవుళ్లగా మారండి

**- పోలీస్ శాఖ అద్వర్యంలో రక్తదాన శిభిరం - కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**





**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త** ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేసి వారి పాలిట దేవుళవుతారని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. పోలీస్ అమర వీరుల సంస్మరణా వారోత్సవాల భాగంగా పోలీస్ శాఖ అధ్వర్యంలో శనివారం రక్తదాన శిభిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అమరవీరులు సమాజం కోసం దేశం కోసం రేపటి తరాల మంచి భవిష్యత్తు కోసం ప్రాణత్యాగాలు చేశారని వారి త్యాగాలను వెలకట్టలేమన్నారు. అమరుల త్యాగ పలంగానే ప్రజలందరూ శాంతియుతంగా ప్రశాంతంగా ఉన్నారని అన్నారు. రక్తదానం చేయడం అనేది ఒక సామాజిక సేవా కార్యక్రమం అని క్లిష్ట పరిస్థితులల్లో ఉన్నప్పుడు అపదలో ఉన్న ప్రాణాలు రక్షించడానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఇటువంటి సామాజిక సేవలలో పాల్గొని తోటి వారి ప్రాణాలు కాపాడటములో తమ వంతు సహాయముగా రక్తదానం చేయాలన్నారు. అనంతరం ఎస్పి పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన మెగా రక్తదానం శిబిరానికి పెద్ద సంఖ్యలో యువకులు మందుకు వచ్చి ఉత్సహంగా పాల్గొనడం అభినందించ దగ్గ విషయం అని అన్నారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసి అమరులైన పోలీసులను ఈ సమాజం ఎప్పటికి మరవదు అని అన్నారు. రక్తదాన శిభిరంలో సుమారు 600 మంది పోలీస్ అదికారులు సిబ్బంది విజయవంతం చేశారు. వేములవాడ ఏఎస్పి శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పి చంద్రయ్య, డిఎస్పి చంద్రశేఖర్ సిఐలు పాల్గొన్నారు.

# ప్రతి కేసులోనూ నిందితులకు శిక్షపడేలా కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ కృషి చేయాలి

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త :** నేరం చేసిన వారికి శిక్ష తప్పదనే భయం కలిగిస్తే సమాజంలో చాలా వరకు నేరాలు కంట్రోల్‌లో ఉంటాయని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో కోర్టు డ్యూటీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ కోర్టు కేసులలో శిక్షల శాతాన్ని పెంచడం, తప్పు చేసిన నిందితులకు శిక్షపడేలా చేయడం ద్వారా ప్రజలకు పోలీస్ శాఖపై మరింత గౌరవం, నమ్మకం పెరుగుతుందని అన్నారు. కేసుల్లో శిక్షల అమలు, పెండింగ్ కేసుల పరిష్కారానికి సంబంధించి పలువురు కోర్టు కానిస్టేబుళ్లను అడిగి కేసుల పురోగతిపై సూచనలు చేశారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులు, కోర్టులో పెండింగ్ కేసులపై, వారెంట్స్, సమన్స్ తదితర అంశాలను సమీక్షించారు. కోర్టు కానిస్టేబుల్ బాధ్యత చాలా కీలకమైందని, ఎఫ్ఐఆర్ నమోదు అయినప్పటి నుంచి కేసు పూర్తయ్యేవరకు నిందితుల నేరాలను నిరూపించేందుకు అవసరమైన రుజువులు, పత్రాలు, సాక్షుల వాగ్మూలంను కోర్టుకు సమర్పించడంలో కోర్టు పోలీస్ అధికారుల పనితీరులో వ్యక్తిగత బాధ్యత తీసుకోవాలని సూచించారు. కేసుల్లో నిందితులను దోషులుగా నిరూపించి శిక్షలు పడేలా పని చేయాలని, కోర్టు అధికారులతో సమన్వయంతో పనిచేయడం ద్వారా సాక్షులను నిందితులను, బాధితులను సమయానికి కోర్టులో హాజరు పరిచేలా చూసుకోవాలని చెప్పారు. కోర్టు సమాచారం ప్రాసిక్యూషన్‌కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు తెలియజేయాలని, కేసు ట్రయల్స్ సమయంలో పిపిల యొక్క సలహాలు సూచనలు స్వీకరించాలని సూచించారు. డిఎస్పీ రవీంద్రకుమార్, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సిఎంఎస్ ఎస్ఐ రాజునాయక్‌లు, కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

